# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 18, నవంబర్ 2023 | 8 పేజీలు


## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా...
## కొత్తగూడను సస్యశ్యామలం చేస్తా...

- గిరిజనేతరులకు పట్టాలిచ్చే బాధ్యత బిఆర్ఎస్‌దే
- ప్రచారం తప్పా సీతక్క చేసిన అభివృద్ధి ఏమీ లేదు
- బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతితోనే ములుగు అభివృద్ధి
- స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



16లో..

## ప్రజల తెలంగాణ రాజ్యాన్ని..
# నెలకొల్పుదాం



వివరాలు 2లో..

- తెలంగాణ ప్రజల ధనాన్ని కేసిఆర్ దోచుకున్నాడు
- లక్ష కోట్లు తన కుటుంబానికి దోచిపెట్టాడు
- దళితబంధు పథకం క్రింద లక్షలు వసూలు చేస్తున్న ఎమ్మెల్యే
- లక్ష కోట్లు కాళేశ్వరానికి వృధా
- కేసిఆర్.. నువ్వు చదువుకున్నది కాంగ్రెస్ కట్టించిన పాఠశాలలోనే
- ప్రేమను పంచే దేశం మనది రాహుల్‌గాంధీ
- డబ్బులకు అమ్ముడుపోయే పార్టీ ఎంఐఎం

ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:

సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు ఇది ప్రజల తెలంగాణ అవుతుందన్నారు. తెలంగాణ స్వప్నం సాకారం అవుతుందన్నారు. స్వప్నం నిజం కాలేదు. ప్రజల ఆకాంక్ష సాకారం కాలేదని తన ప్రసంగాన్ని ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రారంభించారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వరంగల్ చౌరస్తా నుంచి రుద్రమదేవి సర్కిల్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అక్కడికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ సంపద కేవలం ఒక కుటుంబానికి చేరిందన్నారు. నాకళ్లతో కాళేశ్వరం ప్రాజెక్టును చూశాను.. ప్రాజెక్టు పేరిట లక్ష కోట్లు కేసిఆర్ కుటుంబం దోచుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని తన ఇంట్లో వేసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గోడలు పగిలాయి. పిల్లర్లు కృంగిపోయాయన్నారు. ఈ రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. తెలంగాణలో అవినీతి పరాకాష్టకు చేరిందన్నారు

- ఎన్నికల్లో ఆగం కావద్దు బిఆర్ఎస్‌నే గెలిపించండి
- బిఆర్ఎస్, కేసిఆర్ ఉన్నంత వరకు రైతులకు పూర్తిస్థాయి రక్షణ
- చల్లా ధర్మారెడ్డి గెలిస్తే సంక్షేమాభివృద్ధి కొన సాగుతాయి
- పరకాల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసిఆర్

వివరాలు 2లో..



## ప్రజల అభిమతం
# గెలవాలి

పరకాల- ప్రభాతవార్త:

బిఆర్ఎస్, కేసిఆర్ ఉన్నంత కాలం రైతులకు అండగా పూర్తి స్థాయి రక్షణగా ఉంటానని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. బిఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం పరకాల పట్టణంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అందరు చెప్పేది వినాలి.. గతంలో చెప్పాను.. ఇప్పుడు చెబుతున్నాను. వ్యక్తులు కాదు ప్రజలు గెలువాలి. వారి అభిమతం గెలువాలి. సరైనా పందాలో సంక్షేమం అభివృద్ధి జరగాలి మీరు గ్రామానికి వెళ్లి నేను చెప్పిన మాటలు చర్చించండి ఆచర్చల ద్వారానే మీ నిర్ణయాన్ని ప్రకటించాలి. ఎన్నికలు రాగానే ఆగమాగం కావద్దు అని ముఖ్యమంత్రి కేసిఆర్ ఓటర్లను కోరారు. శుక్రవారం సాయంత్రం పరకాలలో జరిగిన శాసన సభ నియోజకవర్గ స్థాయి ఎన్నికల బహిరంగ సభలో ఆయన పలు అంశాలపై ప్రసంగించారు. బిఆర్ఎస్.. కేసిఆర్ ఉన్నంత వరకు రైతులకు పూర్తి స్థాయి రక్షణ కల్పిస్తాం. రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. దేశానికి తెలంగాణను మోడల్ తీర్చిదిద్దామని కేసిఆర్ అన్నారు.

## పాలకుర్తిని
## అన్ని రంగాల్లో....
# అభివృద్ధి చేశా..

వివరాలు 9లో..



- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- దయన్న ప్రచారానికి ప్రజల నీరాజనం

ప్రభాతవార్త- పాలకుర్తి

కనీస వసతులు లేని పాలకుర్తి నియోజకవర్గాన్ని విద్య, వైద్య, రవాణా, సాగు, త్రాగునీటి రంగాలతో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధిలో ముందుంచానని పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం పాలకుర్తి

## అదనపు బ్యాలెట్ యూనిట్ల...
# కేటాయింపు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జనగామ నియోజకవర్గ పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు (ర్యాండమైజేషన్) జనరల్ అబ్జర్వర్లు కె.రాజమణి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు.



16లో..

# ప్రజల అభిమతం గెలవాలి

మొదటి పేజీ తరువాయి :

**ధరణి ఉండాలో..? వద్దో...? మీరే తేల్చుకోవాలి..**



ధరణిని తీసి బంగాలఖాతంలో వేస్తామని కాంగ్రెస్ పెద్దలు చెబుతున్నారు. ధరణి రద్దయితే మళ్లీ వీఆర్వోలు వచ్చి పెత్తనం చేస్తారు. రైతులంతా అధికారుల చుట్టు, కోర్టుల చుట్టు తిరగాల్సిందే. ధరణి పోర్టల్ తీసేసి రైతులను ఇబ్బంది పెట్టాలని కాంగ్రెస్ చూస్తుంది. రైతులంతా అప్రమత్తంగా ఉండాలి. ధరణి ఉండాలో...? రద్దు కావాలో...? రైతులే నిర్ణయించుకోవాలి అన్నారు. రైతుబంధు లేకుండా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉందని వివక్షలతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని పిసిసి అధ్యక్షుడు చెబుతున్నాడు. మూడు గంటలు కావాలా..? 24గంటల కరెంటు కావాలా..? అరవై ఏండ్లు పాలించన సరిపడా కరెంటు ఇవ్వలేదని కేసిఆర్ విమర్శించారు.

**సంక్షేమంలో ఎవరు సాటిలేరు...**

సంక్షేమంలో దేశంలోనే నెంబర్‌వన్, మనకు ఎవరు సాటిలేరు. చాలా అద్భుతమైన సంక్షేమం ఇస్తున్నాం, రైతుల గురించి ఆలోచిస్తే మంచి కార్యక్రమాలను తీసుకున్నామని అన్నారు. నీటి తీరువా బకాయిలు రద్దు చేశాం. నీళ్లకు ట్యాక్స్ లేదు, కాళేశ్వరం నీళ్లు వచ్చిన ట్యాక్స్ లేదన్నారు. మంచి నాణ్యమైన కరెంటు 24గంటలు ఉచితంగా ఇస్తున్నామని, రైతుబంధు



పెట్టుబడి, పండించిన ధాన్యాన్ని నష్టం వచ్చిన ప్రభుత్వమే కొంటున్న దని పేర్కొ న్నారు. రైతుబీమా అంద జేస్తున్నామని సీఎం తెలిపారు.

**చల్లా దర్మారెడ్డి జనం మనిషి....**

చల్లా ధర్మారెడ్డి జనం మనిషి, జనం సాదక బాదకాలు తెలిసిన నాయకుడని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే ఆగమాగం కావద్దు మాయమాటలు నమ్మి మోసపోవద్దు. నవంబర్ 30వ తేదిన ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ మూడో తేదిన ఎవరు గెలుస్తారు అనేది తేలిపోతుంది. ఆ తర్వాత అసలు ముచ్చట మొదలవుతుందన్నారు. పరకాలలో ఎవరు గెలిస్తే అక్కడి అధికారంలోకి వాళ్ల వస్తారు. చల్లా ధర్మారెడ్డి పరకాలలో కోర్టు కావాలని అడిగారు. హైకోర్టు జడ్జితో సంప్రదించి సబ్ కోర్టును ఏర్పాటు చేస్తానన్నారు. చల్లా ధర్మారెడ్డిని గెలిపిస్తే పరకాలలో రైతుబంధు 16వేలు వస్తాయి. పింఛన్ 5వేలు వస్తాయన్నారు. కాంగ్రెసోల్లు, బీజేపోల్ల మాటలు నమ్మితే ఆగమయ్యేది మన బ్రతుకులే అని అసలు ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీకాదా.. కాంగ్రెస్ పాలనలో రైతన్నల ఆత్మహత్యలు, కరెంటు కష్టాలు, నేతన్న, గీతన్నల ఆత్మహత్యలు, ఇదే పరకాలలో ఆడబిడ్డలు తాగునీళ్ల కోసం బిందెలతో ధర్నాలు చేసేది కదా అని సీఎం తెలిపారు. తెలంగాణ రాగానే రైతుబాగుంటే దేశం బాగుంటుందని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి సంపదను పెంచి పంచుతున్నామన్నారు. రైతుబంధు వేస్ట్ అని పిసిసి మాజీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటుండూ రైతుబంధు వేస్టా..? మూడు గంటలు కరెంటు చాలు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అంటుండూ.. దరణిని ఎత్తేస్తామని కాంగ్రెసోల్లు అంటున్నారు. ధరణిని ఎత్తేస్తామనే వాళ్లను బంగాలఖాతంలో కలిపేద్దమా? మూడు గంటలు కరెంటు కావాల్నా...? 24గంటల కరెంటు కావాల్నా ఆలోచించుకోవాలన్నారు. పరకాలలో చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకోండన్నారు. అంతకుముందు చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరకాల నియోజకవర్గంలో ఐదు వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. దేశంలో తెలంగాణలో ఎక్కడ లేని విధంగా మెగా కాకతీయ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుతో లక్ష మంది యువతకు ఉపాధి అవకాశాల కల్పిస్తున్నామన్నారు. ఒక్క సంగెం పరకాల మండలంలోని 11వేల మంది యువతకు ఉపాధి కల్పించబోతున్నామని, పరకాలలో ఆర్డీవో కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ చొరవతో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తుంది. అభివృద్ధి చేసిన నేను మీ ముందు ఉన్నాను, కారు గుర్తుకు ఓటేసి గెలిపించి ఆశీర్వదించాలని మీకు సేవ చేసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు సిరికొండ



మధుసూదనచారి, బస్వరాజు సారయ్య, హెచ్ఎండి మాజీ మేయర్ బొంతు రామ్మెహన్, లింగంపల్లి కిషన్‌రావు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, జడ్పిటిసిలు ఎంపిపిలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల తెలంగాణ రాజ్యాన్ని నెలకొల్పుదాం

మొదటి పేజీ తరువాయి :

రాష్ట్రంలో పైసల రాజ్యం దొంగల రాజ్యం నడుస్తుందన్నారు. దళితబంధు పథకం కోసం ఒక్కో ఎమ్మెల్యే మూడు లక్షలు తీసుకున్నారని విమర్శించారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు. రుణాలు మాఫీ లేదు. ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించారో చెప్పాలన్నారు. ఎరువులు ఉచితంగా ఇచ్చాడా అని అడిగారు. ధరణి ద్వారా మీ భూమిని లాక్కున్నాడు. 20లక్షల మందికి నష్టం కలిగించారన్నారు.

**-కేసిఆర్... నువ్వు చదువుకున్నది కాంగ్రెస్ కట్టిన పాఠశాలలోనే...**

కేసిఆర్ నువ్వు కట్టుకున్న విద్యాలయాలు కాంగ్రెస్ పార్టీ కట్టిందన్నారు. ప్రజలకు ఆరు వాగ్ధానాలు చేస్తున్నానన్నారు ఇక్కడ మహిళలు పెద్దఎత్తున తరళివచ్చారు. ప్రతి గృహిణికి రూపాయలు 500కు గ్యాస్ ఇస్తామన్నారు.



ఇక్కడ వాగ్ధానాలు చేస్తున్నాను, రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూపాయలు 2500 బ్యాంకు ఖాతాల్లో వేస్తామన్నారు. రైతుబరోసా పథకం ద్వారా ప్రతి ఎకరానికి 15వేలు వేస్తామన్నారు. రైతులకు కరెంటును ఉచితంగా అందిస్తామన్నారు. 200ల యూనిట్‌ను ఉచితంగా ఇస్తామన్నారు. ఇందిర్మ ఇళ్లు పథకం ద్వారా రూపాయలు ఐదు లక్షలు ఇస్తామని చెప్పారు. యువ వికాసం పథకం ద్వారా రూపాయలు ఐదు లక్షలు విద్యార్థులకు ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. వృద్దులకు రూపాయలు నాలుగు వేల పెన్షన్ ఇస్తానని బరోసా ఇచ్చారు. బిజెపి బిఆర్ఎస్ కొంత మందికి మాత్రమే. మోడి ద్వారా అంబానికి మాత్రమే లబ్ధి చేకూరుతుందని ఎద్దేవా చేశారు. ధనవంతులకు



పైసా చేరకుండా ప్రతి పైసా పేదలకు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామన్నారు. 50 శాతం మంది ఎవరు ఉంటారో బడ్జెట్లో వారికి 50 శాతం కేటాయింపు చేస్తామన్నారు. ఓబీసీ రిజర్వేషన్లు 42 శాతం చేస్తామన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో 24వేల మందికి కొత్త నాయకత్వం వస్తుందన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశాను దేశానికి ఆర్ఎస్ఎస్‌తో ప్రమాదం పొంచి ఉంది. జాతుల మధ్య గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రేమను పంచే దేశం మనదన్నారు. దేశంలో బయపడాల్సిన అవసరం లేదు. బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే. ఒకటి డిల్లీలో రెండోది తెలంగాణలో పనిచేస్తుందన్నారు. రొమ్ము ఎదురేస్తున్న నాయకుల రొమ్ము విరిచేస్తామన్నారు. బిజెపి తెలంగాణలో కనిపించదన్నారు. పార్లమెంట్‌లో



బిఆర్ఎస్ బిజెపికి మద్దతు తెలుపుతుందన్నారు.

**ఎంఐఎం అమ్ముడుబోయే పార్టీ....**

మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ఎంఐఎం బిజెపి మద్దతు తెలుపుతుందన్నారు. బిజెపి దగ్గర డబ్బులు తీసుకుంటుందన్నారు. తెలంగాణలో ఈ మూడు పార్టీలు ఒక్కటే కేసిఆర్‌ను బిఆర్ఎస్‌ను తెలంగాణ నుంచి తరిమికొట్టాలన్నారు. అలాగే 2024లో డిల్లీలో బిజెపిని తరిమికొడుదామని చెప్పారు. మొదటి క్యాబినేట్ సమావేశంలో ఆరు గ్యారంటీలపై మంత్రి వర్గం సంతకం చేస్తారని వాగ్ధానం చేశారు. ర్యాలీకి తరళివచ్చిన ప్రజలకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మీరు నాతో కలిసి నడిచినందుకు ధన్యవాదాలు, జైహింద్ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

**-రౌడీల పాలనకు చరమ గీతం పాడుదాం...**

తూర్పు నియోజకవర్గంలో రౌడీల పాలనకు చరమగీతం పాడుదామని కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ అన్నారు. రౌడీలను, భూకబ్జాదారులను



తప్పుడు కేసులు పెట్టాలని ఒత్తిడి చేసే వారిని తరిమికొట్టాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ప్రజలను మోసం చేసే పార్టీకి బుద్ది చెప్పాలన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాభోయే రోజుల్లో వరంగల్ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఈ ర్యాలీలో కొండా మురళి, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి, ఏఐసిసి ఇంచార్జులు గాల్వి, సంజయ్, కర్ణాటక వైద్యశాఖమంత్రి దినేష్, కొండ సుస్మిత పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పోలీంగ్‌సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలీంగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు అభినయ్ నందన్ అభస్తాతో కలిసి సంబంధిత అధికారులతో పోలీంగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈసందర్భంగా భవేష్ మిశ్రా మాట్లాడారు. జిల్లాలో భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 275పోలీంగ్ కేంద్రాలు ఉన్నాయని, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 130పోలీంగ్ కేంద్రాలు, ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5పోలీంగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటికి సిబ్బందిని మనం కేటాయించడం జరుగుత్తుని అన్నారు. భూపాలపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 410పోలీంగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్ అధికారి సహాయక ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓలను కేటాయించడం జరుగుతు ందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం 20% అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 522మంది ప్రిసైడింగ్ అధికారులు, 521 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1067మంది ఓపిఓలు, పారదర్శకంగా ఎన్ఓసి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. ఈసమావేశంలో సిపిఓ శామ్యూల్, డిఎఫ్ఓ అవినాష్, డిపిఆర్ఓ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 17 - ప్రభాతవార్త:*

ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి గొల్లపూడి భానుమతి శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... కూనవరం గ్రామానికి చెందిన గందమల్ల ప్రవళిక తన తల్లిగారి ఇల్లు అయిన ఊబర్గంపాడు మండలం మోతె గ్రామానికి చెందిన క్రిస్మస్ పండుగకు వచ్చిందని, తాను చదువుకునే రోజుల్లో కృపానందం కుమారుడు అడ్డు మల్యాకి తనను వేదించిన విషయంలో పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టగా కౌన్సిలింగ్ చేసి రాజీ కుదిర్చారు. అది మనసులో ఉంచుకొని తన అమ్మానాన్నలను చంపాలని దురుద్దేశంతో ఉండి 2019 డిసెంబర్ 26న తన నాన్నను ఇంటి నుంచి బయటకు రోడ్డు మీదకు పిలిచి మాట్లాడుతుండగా గొడ్డలిలో వచ్చి తన నాన్న గడదేశి అచ్చయ్య తలపై నరికాడు. అది చూసి తన అన్న తలపై, అమ్మ గూడపై కూడా కర్రలతో దాడి చేసి కొట్టారు. ఈ విషయమై అదేరోజు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోర్టులో 13 మంది సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో అఖిల్, ఉదయ్‌కుమార్‌లకు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ.2 వేలు జరిమానా విధించారు.

### బదిలీపై వెళ్తున్న పోస్టుమాన్‌కు సన్మానం

*చుంచుపల్లి, నవంబర్ 17 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్ పోస్టాఫీస్‌లో పోస్టుమాన్‌గా పనిచేస్తూ పదోన్నతిపై సత్తుపల్లికి వెళ్తున్న రాజాను విశ్వమాత మథర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల విధుల్లో చేరిన ఆయన పదోన్నతి పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకుబాపన అనుదీప్, కొంకటి కృష్ణ, హానోక్ రాజు, మహనమద్ రఫీ, ఇంచార్జి పోస్టుమాస్టర్ వీరన్న, రాజేంద్ర ప్రసాద్, త్రిపాటి, సుబ్బారావు, బావు సతీష్, శంకర్, జయరాజు, అజారుద్దీన్, రంగినేని పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

**డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ హన్మంత్‌నాయక్**




మంగపేట నవంబర్17, ప్రభాతవార్త

పోస్టాఫీసుల ద్వారా అందించే సర్వీసులతో ప్రజలకు అధిక లాభాలున్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ హన్మంత్ నాయక్ అన్నారు. మంగపేట మండలంలోని కమలా పురంలో శుక్రవారం సబ్ పోస్టాఫీసు సమీపంలో డాక్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో బాగంగా మంగపేట, ఏటూర్‌నాగారం మండ లాలకు చెందిన బ్రాంచ్ పోస్టు మాస్టర్ సిబ్బందికి ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు(ఐపీపీబీ) ఇంటియన్ పోస్టల్ సంస్థతో టైఅప్ ఐన టాటా ఏఐజీ, బజాజ్ ఇన్సూరెన్స్, నివాబుపా ఇన్సూరెన్స్ సంస్థలు అందించే పాలసీల గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా హన్మంత్ నాయక్ మాట్లాడుతూ ఇండియన్ పోస్టల్ సంస్థ 6నెలల క్రితం దేశవ్యాప్తంగా ఈసదస్సులు నిర్వహించడానికి నిర్ణయం తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలు విస్రృతి సిబ్బందికి అవగాహన సద స్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూపాయలు 399తో ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఖాతాదారులుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖాతాలు తెరిచి వారికి టాటా ఏఐజీ, బజాజ్ నివాబుపా ఇన్సూరెన్స్ సంస్థల ద్వారా ఖాతాదారులకు జీవిత భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ కింద యాక్సిడెంట్ యాక్సిడెంట్ డెత్ రూపాయలు 10లక్షలు, శాశ్వత వైకల్యం కవరేజ్ 10లక్షలు, పాక్షికి వైకల్యం కవరేజ్ రూపాయలు 10లక్షలు, ప్రమాధవ శాత్తు అంగశ్చే దనం, పక్షవాతం కవరేజ్ 10లక్షలు, ప్రమాదవశాత్తు (ఓపీడి) కవరేజ్ రూపాయలు 60వేలు, ప్రమాధవశాత్తు (ఓపీడి) రైపాయలు 30వేలు, విధ్యా ప్రయోజనం రూపాయలు 10వేలు, ఆసుపత్రిలో రోజు వారీ క్రింద వెయ్యి రూపా యలు కుటుంబ రవాణా ప్రయోజనాల క్రింద రూపాయలు 25వేలు, అత్యక్రియలకు 5వేలు, అందజ ేయడం జరుగుతుందని దీనికి సంబం దించిన వివరాల కోసం దగ్గరలోని పోస్టాఫీసును సంప్రది ంచాలని ఆయన సూచిం చారు. సుకన్య సమృద్ధి యోజన, సమ్మాన్ యోజన పథకాలతో 7.5శాతం వడ్డీతో పథకాలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**- పుట్టలో పాలుపోసిన మహిళలు**

*జూలూరుపాడు, నవంబర్ 17 - ప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం నాగుల చవితి పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పుట్టలో పాలు పోశారు. నాగదేవతకు కోడి గుడ్లను సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చడంతో కొందరు పిల్లలకు పుట్టల వద్ద చెవిపోగులనున కుట్టించారు. కాకర్ల గుట్టపై వేంచేసిన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని జూలూరుపాడు వెంగన్నపాలెం, కాకర్ల, పడమటి నర్సాపురం, గుండెపుడి తదితర గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు జరుపుకున్నారు.



## ఘనంగా నాగుల చవితి పర్వదినం

*చంద్రుగొండ, నవంబర్ 17 - ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నాగుల చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితి సందర్భంగా మహిళలు పుట్టలో పాలుపోసి నాగేంద్రస్వామికి నమస్కరించారు. చంద్రుగొండ, మద్దుకూరు, పోకలగూడెం, రావికంపాడు, ఇమ్మడి రామయ్య బంజర్ తదితర గ్రామాల్లో నాగుల చవితిని ఘనంగా జరుపుకున్నారు.

## కాలినడకన నాచారం బయల్దేరిన భక్తులు

*చంద్రుగొండ, నవంబర్ 17 - ప్రభాతవార్త:*

మండలంలోని దామరచర్ల గ్రామానికి చెందిన పలువురు భక్తులు ఏర్యూరు మండలం నాచారం వెంకటేశ్వరస్వామి ఆలయానికి బయల్దేరి వెళ్లారు. సుమారు 60 కిలోమీటర్ల దూరంలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు శ్రీనివాసా గోవిందా... అంటూ కాలినడకన బయల్దేరి వెళ్లారు. పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నారు.

**Format C-1**

*(for Candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011
(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : GANDRA VENKATA RAMANA REDDY
H.No:-6-155, BHUPALPALLY (V&M)
JAYASHANKAR BHUPALPALLY DIST-506169

Name of political party : BHARAT RASHTRA SAMITHI

Name of Election : GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023

*Name of Constituency : 108-BHUPALPALLE

I GANDRA VENKATA RAMANA REDDY (name of candidate), a candidate for the abvoementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

| Sl.No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Bhupalpally (Charges are not framed) | FIR No:119/2009 P.S.Bhupalpally, Jayashankar, Bhupalpally | -PENDING- | 171(E), 171(F) and 188 IPC Offence of Bribery, undue influence and disobedience to order duly promulgated by public servant |

(B)Details about cases of conviction for criminal offences

| Sl.No | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

S/d
GANDRA VENKATA RAMANA REDDY
BRS- CANDIDATE
108-BHUPALAPALLI




# మావోల ప్రాబల్యం లేకుండా కట్టుదిట్టంగా చర్యలు

-సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించుకోవాలి..

-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి

-నస్తూర్‌పల్లిలో గ్రామ ప్రజలకు అవగాహన

**కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త**

జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మావోయిస్టుల ప్రాబల్యం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామంలో గ్రామ ప్రజలతో మమేకమై వారు మాట్లాడారు. మావోయిస్టులకు ఎవరూ కూడా ఆకర్షితులు కావద్దని, జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎలాంటి గొడవలకు పూనుకోవద్దని, ఎన్నికల వేళ సాధారణ గొడవల మాదిరిగా ఉండవని కావున ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో అధికారులకు సహకరించుకుంటూ ఎన్నికలను సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో



వారితో పాటు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, హెడ్ కానిస్టేబుళ్లు రవీందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామశాఖ అధ్యక్షునిగా జక్కుల వెంకటస్వామి



**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త**

మంలంలోని పెద్దతూండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా జక్కుల వెంకటస్వామిని నియమిస్తూ ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంరతి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా నియామకమైన వెంకటస్వామి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జిల్లా యూత్ సెక్రటరీ మండల రాహూల్, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, గడ్డం క్రాంతి కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక..

-పార్టీలోకి స్వాగతించిన శ్రీనుబాబు



**కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త**

సకలజనుల సమ్మె మొదలుకొని తెలంగాణ ఉద్యమ పోరాటంలో కీలకమైన పాత్రను పోషించి రాష్ట్ర ఏర్పాటు అయిన నుండి జరిగిన ఎన్నికల్లో ప్రత్యేక పాత్ర పోషించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఉద్యకారులు బుర్రి రమేష్, నిమ్మల సుధాకర్‌లు బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలు నచ్చక సామాన్య ప్రజలకు న్యాయం చేసే యోచనలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు ఐత ప్రవీణ్‌కు ఘన సన్మానం



**రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త**

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,సీనియర్ జర్నలిస్ట్ ఐత ప్రవీణ్ కుమార్‌ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని 10వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కంజర్ల మహేష్, ఎర్ర శ్రావణ్, కొండేటి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు,సీనియర్ జర్నలిస్ట్ ఐత ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తు చేశారు.అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్‌గా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ మద్దతుగా బిఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపు కోసం పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టి లక్ష మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయ పరుస్తూ కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పసునూరి క్రాంతి కుమార్, కొండేటి శ్రీకాంత్, తుమ్మల శ్రీధర్, విలాసారపు వెంకన్న, ఎర్ర గౌతమ్, చెన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ బరిలో 23 మంది

### ఇండిపెండెంట్లకు కేటాయించిన గుర్తులు

**నకిరేకల్, నవంబర్ 17, ప్రభాతవార్త**

నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణల అనంతరం చివరకు 23మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నియోజకవర్గంలో మొత్తం 33మంది తమ అభ్యర్థిత్వాలను దాఖలు చేయగా ఇరువురి నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించగా బుధవారం నామినేషన్ల వేసిన అభ్యర్థులలో 8మంది తమ తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 23మంది అభ్యర్థులు రంగంలో మిగిలారు. ఈమేరకు ఆయా పార్టీల తరపున పోటీచేసిన అభ్యర్థులు బిఫారాలు సమర్పించడంతో వారికి ఆ పార్టీకి సంబంధించిన గుర్తులను కేటాయించారు. మిగిలిన అభ్యర్థులకు ఇండిపెండెంట్ గుర్తులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కేటాయించారు. 23 మంది అభ్యర్థులలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగ త్రికొడవ ల్ఎఫ్ అభ్యర్థి నూనె వెంకటస్వామికి తురా ఊదుతున్న మనిషి, ప్రజాశాంతి పార్టీకి చెందిన కదిరె కిరణ్‌కుమార్‌కు ఉంగరం గుర్తును కేటాయించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు మండలంలోని గాన్నారం, ఊకల్, సూర్య తండ, ఏకే తండా గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాన కాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పిఏసిఎస్, సీఈఓ సోమి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలన్నారు.ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203, సీ-గ్రేడ్ రూ.2183 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.రైతులు గ్రామాల్లో దళారులకు దాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఐత మల్లేష్, రైతులు మచ్చ ప్రసాద్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోయకుంట వద్ద గల ప్రసిద్ధి చెందిన నాగులమ్మ దేవాలయంలో శుక్రవారం నాగుల చవితిని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల జ్రలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు చేరుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసిన అనంతరం నాగులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. నాగుల చవితి సందర్భంగా నాగులమ్మ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో సంతరించుకుంది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం




**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కొయ్యల మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా మృతుని కుటుంబాన్ని నాయి బ్రాహ్మణ బీసీ నేతలు శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి 25కేజీల బియ్యం అందజేసి, అధైర్యపడవ్దని అండగా ఉంటామని హమీ ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ బీసీ జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, మండల బీసీ సంఘం సీనీయర్ ఆయకులు అనిపెద్ది రాంబాబు, బ్రహ్మాచారి, చల్ల కుమార్, కేశవ్, తిరుపతి, సమ్మయ్య, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

-కొయ్యూర్ విద్యుత్ ఏఈ సంపత్ యాదవ్

**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త**




విద్యుత్ శాఖ కాటారం సబ్ డివిజన్ కేంద్రమైన కాటారం 132కేవి సబ్ డివిజన్ మరమ్మతుల దృష్ట్యా మండలంలోని కొయ్యూరు, రుద్రారం, మల్లారం, పెద్దతూండ్ల, తాడిచర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు నేడు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సింగిల్ ఫేస్ సప్లై మాత్రమే ఉంటుందని కొయ్యూర్ విద్యుత్ ఏఈ సంపత్ యాదవ్ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయానికి వినియోగించే త్రీఫేస్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావున వ్యవసాయదారులు, వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# విశ్వవిద్యాలయ అభివృద్ధిలో లైఫ్‌సైన్స్ విభాగాలు ప్రధాన భూమికపోషిస్తాయి

**- కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :




విశ్వవిద్యాలయ అభివృద్ధి, న్యాక్ గ్రేడ్ సాధనలో లైఫ్‌సైన్సు విభాగాలు ప్రధాన భూమిక వహించాయని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బోటనీ విభాగ అధిపతి డాక్టర్ జి.లక్ష్మారెడ్డి అధ్యక్షతన "రీసెంట్ అడ్వాన్స్ ఇన్ బొటనికల్ రీసెర్చ్" అనే అంశంపై బోటనీ విభాగ సెమినార్ హాల్‌లో బోటనీ విభాగ పూర్వ విద్యార్థుల సంఘం, బోటనీ విభాగ సహకారంతో నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాక్, వేల్స్ యూనివర్శిటీ ప్రతినిధుల బృందం విశ్వవిద్యాలయ గ్రీన్‌బెల్ట్‌ను అభినందించిందన్నారు. హెర్బల్, బొటానికల్ గార్డెన్‌లను నిర్మించుకుందాం అన్నారు. వివిధ సబ్జెక్టులు, విభాగాల మధ్య మల్టీ డిసిప్లిన్ అప్రోచ్ అవసరం అన్నారు. పరిశోధనలు మార్కెట్ కాబడాలని, విశ్వవిద్యాలయ పరిశోధనలు బయట సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. టీచర్, స్టూడెంట్ మధ్య రిలేషన్ బలహీన పడుతుందన్నారు. ఇది శుభపరిణామం కాదని, విద్యార్థులు ఎప్పుడూ టీచర్‌లతో ఇంటరాక్షన్ అవసరం అన్నారు. విశ్వవిద్యాలయ ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకుల పరిశోధనలకు మంచి ఇండెక్స్ ఉందని కొనియాడారు. విభాగ పూర్వ విద్యార్థులు వార్షిక నివేదిక బొటానికను ఆవిష్కరించారు. గౌరవ అతిథులు విశ్రాంత ఉపకులపతి ఆచార్య విద్యావతి మాట్లాడుతూ గొప్ప గురు పరంపర విశ్వవిద్యాలయంలో కొనసాగాలని అన్నారు. విద్యార్థులు తనను అభివృద్ధి చేసిన టీచర్‌ను మరువద్దని, బోటనీ విభాగంలోని పరిశోధనలు విస్తృతం కావాలని అన్నారు. విశ్రాంత ఆచార్యులు పూర్వపు పార్లమెంట్ సభ్యులు ఆచార్య సీతారాం నాయక్ మాట్లాడుతూ వివిధ పథకాల ప్రతిపాదనలు జాతీయ సంస్థలకు అందించినట్లు జాతీయ సేవా పథకం ట్రైనింగ్ సెంటర్‌కూడా అనుమతి వచ్చినట్లు తెలిపారు. ఈ సదస్సులో లక్నో సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య నవీన్‌కుమార్ అరోరా కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్ఎం.రెడినడ, ఆచార్య సి.మనోహరాచారి, ఆచార్య వి.తిరుపతయ్యతో పాటు విశ్రాంత ఫ్యాకల్టీ ఆచార్య ఎ.సదానందం, ఆచార్య ఎన్.రామస్వామి, ఆచార్య కృష్ణారెడ్డి, డాక్టర్ సురేఖ, విభాగ ఆచార్యులు పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య మహ్మద్ ముస్తఫాతోపాటు ఒప్పంద అధ్యాపకులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో నాగేంద్రునికి పూజలు

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త



నాగుల చవితి పురస్కరించుకుని పరకాల పరిసర ప్రాంతాల్లోని ప్రజలు శుక్రవారం నాగేంద్రునికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ప్రతిఏటా దీపావళీ తరువాత కార్తీక మాసంలో వచ్చే తొలి పండుగ నాగులచవితి సందర్భంగా భక్తులు నాగేంద్రుడు కొలువుండే పుట్టల్లో ఆయనకు ప్రీతిపాత్రమైన పాలు, గుడ్డు వేసి నాగేంద్రునికి మొక్కులు తీరుస్తారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులు పొలం పనులకు వెళ్లే సమయంలో పాములు, విషపురుగులు తమకు ఎటువంటి హానీ చేయ కూడదని మొక్కుకుంటారు. అలాగే పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయం పుట్టలో ప్రజలు పాలు, గుడ్లు వేసి నాగేంద్రునికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాంతాల్లోని పుట్టల వద్ద భక్తులతో కిటకిటలాడాయి.

## ఘనంగా కార్తీక మాసం పూజలు

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని భవానీ సహిత కుంకుమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి శుక్రవారం సందర్భంగా పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. నాగుల చవితి కూడా ఇదే రోజు కావడంతో పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున మహిళలు నాగ దేవునికి పుట్టలో పాలు పోసి దీపాలను వెలిగించారు. అదేవిధంగా తులసి, మారెడు, మేడి, ఉసిరి, తెల్ల జిల్లేడు వృక్షాల వద్ద దీపాలను వెలిగించి నైవేద్యం సమర్పించారు.

**కార్తీక మాసంలో అన్నదానం పుణ్యకార్యం..**

కార్తీక మాసంలో శివాలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యం అని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆలయంలో పట్టణానికి చెందిన శ్రీధర్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాలయాల వద్ద స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి పుణ్యకార్యమని ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త



కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. ఆ పార్టీ విధానాలతో విసుగు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా పరకాలలో కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆత్మకూరు మండలం గూడెప్పాడు ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రజినికర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ వైపు ఉన్నారని, పరకాలలో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. మరో వైపు బిఆర్ఎస్‌లో చేరికల జోష్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నది. కొత్త, పాత అనే తేడా లేకుండా కలిసికట్టుగా బిఆర్ఎస్ విజయానికి కృషి చేస్తామని ఉత్సాహంగా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి మామునూరులో ఘనస్వాగతం పలికిన నాయిని



ప్రభావార్త- సుబేదారి:

రాహూల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ వరంగల్ తూర్పు నియోజకవర్గం వస్తున్న నేపథ్యంలో మామునూరు ఎయిర్‌పోర్టులో హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాజీ మంత్రి కొండ సురేఖ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన పాదయాత్ర, కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడలు




ప్రభాతవార్త- సుబేదారి:

హన్మకొండ జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాల మేరకు క్రీడా పోటీలు నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన క్రీడాకారులకు ఎస్‌విఈఈపి(సిస్టమ్యాటిక్ ఓటర్ ఎడ్యూకేషన్ ఎలక్రోటలర్ పార్టిసిపేషన్) ప్రోగ్రామ్ ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచి ఓటింగ్‌పై అవగాహన కల్పించడానికి ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ గుగులోతు అశోక్‌నాయక్, క్రికెట్ కోచ్ అఫ్జల్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ నాగులమ్మ దేవాలయంలో ఘనంగా నాగుల చవితి పూజలు

**-నాగులమ్మ పుట్టకు మహిళల పూజలు**

**-నాగులమ్మతల్లి నామస్మరణతో మార్మోగిన నాగులమ్మ ఆలయం**



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారి ఆలయం నాగుల చవితి పర్వదిన పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారు జాము నుండే భక్తులతో కిటకిటలాడింది. భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగులమ్మ పుట్టకు, కంక నాగుల పుట్టకు పాలు పోసి, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టూ ప్రక్కల ఉన్న రాజుపేట, రామణక్కపేట, బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, వొడగూడెం, పాలయిగూడెం, వాగొడ్డుగూడెం తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవడంతో ఆలయ ప్రాంగణం నిండి పోయింది. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి వచ్చిన భక్తులకు పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**-పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్**

**-పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి(కే) ఆధ్వర్యంలో కాటారం మండలంలోని రేగులగూడెం, శంకరాంపల్లి, ధన్వాడ, కొత్తపల్లి గ్రామాల్లో వరిధ్యాం కొనుగోలు కేంద్రాలను సీఈఓ ఎడ్ల సతీష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపో వద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్ధతు ధర పొందాలన్నారు. ఈకార్యక్రమంలో రైతులు మధుసూదన్, నగేష్, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాస్, సమ్మయ్య, సుధాకర్ రావు, ఏఇఓ దివ్యజ్యోతి, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో బాధిత కుటుంబానికి మిత్రులు శుక్రవారం బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నాంపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అతని కుమారుడు సంపత్ పాఠశాల మిత్రులు గ్రామానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తమ వంతు సహాయంగా మిత్రుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల లక్ష్మినారాయణ, కన్నం భాస్కర్, మండల మల్లయ్య, మొగులాజీ ఈశ్వర్, లక్క స్వామి, నాంపల్లి శ్రీనివాస్, ఒంటరి రాములు,



మజ్జిగ కుమారస్వామి, చీకటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పరపల్లిలో..**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మృతురాలి కుటుంబానికి దాతలు చేయూత నందించారు. గ్రామానికి చెందిన నవీంద్ల రజిత అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందింది. భర్తతో సహ భర్త యాకయ్య వికలాంగుడు. అప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబం భార్య మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ ముందుకు వచ్చారు. వాట్సాప్ ద్వారా దాతలు స్పందించారు. మొత్తం రూపాయలు 22500 చందాలు రాగా వాటిని ఆ కుటుంబాన్ని పోస్టు ఆఫీసులో డిపాజిట్ చేసి అందించారు. ఇందుకు బాధిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో గ్రామ పెద్దలు, విద్యావంతులు, అంది వెంకటేశ్వర్లు, బొమ్మెర సతీష్, వట్టె రవికిరణ్, రుద్ర రాజు, మొగిళి స్వామి, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## రెండో రోజు కొనసాగిన 23వ మండల పూజా మహోత్సవ మహాన్నదానం

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో రెండో రోజున మహాధ్వజారోహనం నిర్వహించగా ఆలయ అర్చకులు దేవీష్‌మిశ్రా పూజా నిర్వహణలో తాంత్రీయ పద్దతిలో గజధ్వారోహణ ముందుగా నూతన వస్త్రస్వామివారికి మంగళవాయిద్యాలతో పసుపు కుంకుమ పువ్వుల మహాధ్వజారోహనం పథకా విష్కరణ, చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ శుక్రవారం మహాన్న దానంలో వరంగల్ రైస్‌మిల్లర్స్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ దేవాలయ కమిటీ ప్రతి ఒక్కరికి మండల పూజా మహోత్సవ పూర్తి వరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, వంగేటి గోవర్ధన్ గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, చింతల కమలా కర్‌రెడ్డి, బొద్దుల దివాకర్, భూపతి లక్ష్మీ నారాయణ, చింతల నిరంజన్, శ్రీరాముల శంకరయ్య, నాడెం శాంతికుమార్, పబ్బ రమేష్



తదితర మాలాదార స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను



భళోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య రవాణా సౌకర్యం ఉపకార వేతనం మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వార్షికపరీక్షల్లో పదో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. తరగతుల్లో వెనుకబడిన విద్యాలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, భద్రమ్మ, జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

**-ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రసాద్**

**-మేడిపల్లి ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం నుండి స్పెషల్ ఆఫీసర్ ఎం.లక్ష్మీ ప్రసాద్ తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను డార్మెటరీ భవనంను, భోజనశాలను, లైబ్రరీ, హెల్త్ రూం, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. పదవతరగతి చదివే విద్యార్థులతో మాట్లాడి అందరూ 10జీపీఏ సాధించే విధంగా వారికి ప్రేరణ నిచ్చారు. విద్యార్థుల సమ్మేటివ్ అసెస్మెంట్ ఒకటి ఫలితాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ విద్యార్థుల కోసం బాత్రూమ్స్ ఓవర్‌హెడ్ ట్యాంక్ డైనింగ్ హాల్ ఎక్స్‌టెన్షన్ చేయాలని విద్యుత్ సబ్మెర్సిబుల్



మోటర్ వంటి సదుపాయాలు కల్పించగలరని కోరారు. స్పెషల్ ఆఫీసర్‌తో పాటు సహాయ గిరిజన అభివృద్ధి అధికారి దేశీరాం తనిఖీల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు, భోధనేతర సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులందరూ కలిసి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అందించిన టైం టేబుల్ ప్రకారం విద్యార్థులకు ప్రత్యేక తరగతులను స్లిప్ టెస్టులను స్టగీ అవర్స్ ఏర్పాటు చేసి వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా నిర్వహించి 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిశంకర్‌తో పాటు భోధన సిబ్బంది, భోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ భారతి తెలిపారు. ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన చేపట్టే ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ఇందుకు గ్రామాల సర్పంచ్‌లు మండల ప్రాదేశిక సభ్యులు ప్రభుత్వ అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

# నర్సంపేట వార్త

## జయముఖిలో ఓటర్లకు అవగాహనా కార్యక్రమం



నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని జయముఖి ఫార్మసి, ఇంజనీరింగ్ కాలేజీలలో శుక్రవారం తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య, వరంగల్ కన్స్యూమర్ ఫోరమ్‌ల కళాశాల ప్రిన్సిపాల్ వసుదేవమూర్తి ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫార్మసి ప్రిన్సిపాల్ వసుదేవమూర్తి మాట్లాడుతూ ఓటును ప్రతి ఒక్కరు బాగా ఆలోచించి దేనికి లొంగిపోకుండా మంచి అభ్యర్థికి ఎవ్వరు నచ్చుకుంటే నోటాకు అయినా రహస్యంగా, స్వేచ్ఛగా వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరు అందరితో ఓటు వేయించి ఓటింగ్ శాతం పెంచాలన్నారు. తర్వాత స్వచ్ఛంద సంస్థల కార్యదర్శి కోట డేవిడ్ మాట్లాడుతూ తొందరపాటుతో ఓటును దుర్వినియోగం చేయవద్దని తర్వాత ఐదు సంవత్సరాలు బదపడవద్దని అన్నారు. ఫోరం రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశం అగ్రగామిగా ఎదగాలంటే మంచి ఎమ్మెల్యే అభ్యర్థిని తద్వారా మంచి ప్రభుత్వానికై సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ అడ్వైజరి మెంబర్ బెజ్జంకి ప్రభాకర్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక



చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. చేరిన వారిలో బానోతు శంకర్, వాంకుడోతు సర్దార్, భూక్య రెడ్యా, భూక్య వాల్యా, బాస్య, రమేష్, కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణచైతన్యరెడ్డి, గ్రామ సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు ఐక్యం కావాలి

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త



ముదిరాజ్‌లు ఐక్యం కావాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని పోనకల్, బిక్కాజిపల్లి గ్రామాల్లో శుక్రవారం ముదిరాజ్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం నింతరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పల్లె రమేష్, మత్స్య శాఖ అధ్యక్షులు లక్క రమేష్, మండల నర్సయ్య పాల్గొన్నారు.

# గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**హాజరైన డిఈఓ జి.పాణిని, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ జిల్లా చైర్మన్ ముగుళ్ల భద్రయ్య**



**ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :** గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షులు బానోతు దేవ్‌సింగ్ అధ్యక్షతన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట సిద్దార్థ యోగ విద్యాలయం డాక్టర్ రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మరియు తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సహకారంతో జిల్లా స్థాయిలో మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ములుగు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉపన్యాసం విభాగంలో జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ కు చెందిన జయశ్రీ ప్రథమ బహుమతి, టిఎస్ఎంఎస్ బండారుపల్లి కి చెందిన ఎం. వేదాంత కృష్ణ ద్వితీయ బహుమతి, కేజీబివి కన్నాయిగూడెం కు చెందిన బి. వైష్ణవి తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, జిల్లా చైర్మన్ ముగుళ్ల భద్రయ్య, డిసిబి సెక్రటరీ విజయమ్మ, ఏఎంఒ బద్దం సుదర్శన్ రెడ్డిలు హాజరై బహుమతులు అందజేశారు.

# సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు**

**జాగటి రవితేజ**

**ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :** సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాగటి రవితేజ అధికారులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని సంక్షేమ హాస్టళ్ల లో వార్డెన్లు సమయపాలన లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, రెగ్యులర్‌గా విధులకు హాజరుకాని వార్డెన్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టళ్లలో మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో చదువులకు దూరం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మందపల్లి స్వామి, కోయిల బాలేశ్వర్, కావిరి బైరేష్, పురి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# అత్యంత భక్తి శ్రద్ధలతో నాగులచవితి

**దేవాలయాలకు పోటెత్తిన భక్త జనం**

**ఏటూర్‌నాగారం, నవంబర్ 17, ప్రభాతవార్త:** నాగుల చవితి సందర్భంగా మండల కేంద్రంలోని నాగులమ్మ దేవాలయానికి శుక్రవారం భక్త జనం పోటెత్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పర్వదినం సందర్భంగా మహిళలు ఉదయాన్నే పుట్ట వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు. తమ తమ కోర్కెలు నెరవేర్చాలని ప్రార్థించారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకి ప్రీతికరమైన మాసమని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయం, రామాలయం మరియు సాయిబాబా ఆలయం, హనుమాన్ దేవాలయాలు అత్యంత ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.



# రోడ్ల పనులు ప్రగతి వెలుగుల..!

**-రెడ్డిగూడెం, మేడారంలో సిమెంట్ రోడ్ల పనులు**
**-బురదలో నడిచివెళ్ళే కష్టాలు ప్రజలకు తొలిగెను**
**-రోడ్ల పనులను పరిశీలించిన ఉన్నతాధికారులు**

**మేడారం, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన మేడారం రెడ్డిగూడెంలో శతాబ్దాల కాలంగా సిమెంట్ రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడేది. ఇటీవల కాలంలో సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయి. గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మేడారాన్ని సందర్శించిన సమయంలో రోడ్ల సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణానికి గాను నిధులు మంజూరు చేశారు. సంబంధిత శాఖ ద్వారా రోడ్ల పనులను చేపట్టారు. ఇంగ్లీష్ మీడియం, పోలీసు స్టేషన్, వడ్డెర కాలనీ, సారలమ్మ గద్దెల వెనుక ఈ రోడ్డు పనులు చేపట్టారు. 15 రోజులుగా ఈ పనులు ముమ్మరంగా చేస్తున్నారు. రోడ్డు పనులను పరిశీలించుటకు ఉన్నతాధికారులు సందర్శించి పనులను చూసి అభినందించారు. పనులు చాలా మన్నికగా ఉన్నాయని, చాలా కాలం ఉండే విధంగా నాణ్యతగా చేస్తున్నారని, రోడ్డు పనులు ఇలా ఉండాలని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లను కింది స్థాయి అధికారులను అభినందించారు. ఆర్టీసీ వై.జంక్షన్ నుండి ఇంగ్లీష్ మీడియా వరకు నూతనంగా ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్ వద్ద నిర్మిస్తున్న రోడ్డు రెడ్డిగూడెం నుండి జంపన్నవాగు వైపుకు వెళ్ళే రోడ్డును తీసి వేస్తున్నారు. దాదాపుగా పనులు పూర్తికా వచ్చాయి. దీంతో రోడ్ల పనులు స్థానికులకే కాకుండా జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సౌకర్యంగా ఉంటుందని అధికారులు అన్నారు. వర్షాకాలం వస్తే వర్షం నీరంతా రోడ్డుపై నిలుస్తుంది. ఈ ప్రాంతం అంతా రోడ్లన్ని నీళ్ళతో నిండి ఉంటాయి. గుంతల్లో నిలిచిన బురద నీళ్ళతో రోడ్లు కనిపించకుండా పోతాయి.



స్థానికులు అవస్థలు పడేది. సిమెంట్ రోడ్ల నిర్మాణంతో మెరుగైన రోడ్ల సౌకర్యం కలిగిందంటున్నారు మహాజాతరకు వచ్చే భక్తులు ఆర్టీసీ వై.జంక్షన్‌లో బస్సులో దిగిన తరువాత లక్షలాది మంది భక్తులు ఇంగ్లీష్ మీడియం గురుకులం నుండి జంపన్నవాగుకు లక్షలాది మంది భక్తులు మూటముళ్ళే తలపై పెట్టుకుని కాలినడకన వెళ్తారు. వాగులో పుణ్యస్నానాలు చేసి వెనుతిరిగి రెడ్డిగూడెం పక్కన నుండి గద్దెకు చేరుకుంటారు. భక్తుల రద్దీతో జాతర సమయం అంతా ఈ రోడ్డు రద్దీగా ఉంటాయి. రోడ్ల సౌకర్యం లేకపోవడం మూలంగా ఇబ్బందులు కలిగేది. ఈ రోడ్ల నిర్మాణంతో మెరుగైన సౌకర్యం కలిగిందని భక్తులు అంటున్నారు.



# ములుగు వార్త

## డిప్యూటీ సిఎం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన ముస్లింలు




**ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ భవన్‌లో డిప్యూటీ సిఎం ఆధ్వర్యంలో ములుగు పట్టణానికి చెందిన ముస్లిం నాయకుడు యాకబ్ యోనాస్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది ముస్లిం యువకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల శ్రీధర్ రెడ్డి, మాద్దుల రమేష్, అబ్బా గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు ముగుళ్ల భద్రయ్య**


**వెంకటాపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త :**




వెంకటాపూర్ మండల విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డా. ముగుళ్ల భద్రయ్య జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రామప్ప పరిసరాల్లో అన్యాక్రాంతమైన భూములపై విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ మండల విలేకరులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో గౌడ సంఘం నాయకులు గుండెబోయిన రవి గౌడ్, ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా సంయుక్త కార్యదర్శి అరవింద్, మండల జర్నలిస్టు నాయకులు రాజేందర్, తిరుపతి, అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన డా. కిరణ్ కుమార్

**కొత్తగూడ, నవంబర్ 17, ప్రభాతవార్త :**



స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ఎన్నో సేవలందించి డాక్టరేట్ సాధించిన యాదగిరి కిరణ్ కుమార్ ఎన్నికల ఇంచార్జీ, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సత్యవతి రాథోడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల బిఆర్ఎస్‌లో ఆనందం నింపిన దళపతి

**-ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం**
**-చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో సభ సక్సెస్..**
**-జన సంద్రమైన పరకాల**
**-గులాబీ శ్రేణుల్లో పెరిగిన జోష్**
**-సభకు రెట్టింపు స్థాయిలో హాజరైన ప్రజానీకం**



*(పరకాల- ప్రభాతవార్త)*

బీఆర్ఎస్ రథసారథి, గులాబీ దళపతి బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె, చంద్రశేఖర్ రావు శుక్రవారం పరకాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు హాజర య్యారు. చల్లా ధర్మారెడ్డి నేతృత్వంలో ఆశించిన దానికంటే రెట్టింపు స్థాయిలో ప్రజానీకం సభకు హాజరు కావడంతో గులాబీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. పరకాల జనసంద్రముగా మారింది. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరకాల ఎమ్మెల్యే భారాస అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వ హించిన సభకు పరకాల నియోజక వర్గంలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర, నడికూడ, ఖిలా వరంగల్, పరకాల రూరల్, పరకాల పట్టణం నుండి వేలాది మంది ప్రజలు, గులాబీ శ్రేణులు స్వచ్ఛందంగా గులాబీ జెండాలను చేతబూని కోలాటాలు, నృత్యాలు చేస్తూ, భారీ ర్యాలీగా సభకు తరలివ చ్చారు. బిఆర్ఎస్ అధినేత తన ప్రసంగంతో కేడర్‌లో జోష్ నింపారు. శుక్రవారం సాయంత్రం పరకాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ విజయ వంతమైంది. కేసీఆర్ తన ప్రసంగంలో ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, సాధించిన అభివృద్ధి పథకాలు, వాటి ఫలాలలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బిజెపిల కుతంత్రాలను ఎండగట్టారు. తెలంగాణలో అన్ని కులాలు, జాతులు, ప్రాంతాల వారు ఉన్నారని, వారి సంక్షేమమే టిఆర్ఎస్ లక్ష్యమని ప్రకటించారు. ఆయా వర్గాల మన్ననలను పొందే దిశగా కేసీఆర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. తనదైన శైలిలో మాట్లాడుతూ కార్య కర్తలు, అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. సభకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పరకాల పట్టణంలోని ప్రధాన వీధులలో ముఖ్య కూడళ్ల వద్ద బిఆర్ఎస్ పార్టీ మే నిఫెస్టోతో పాటు ప్రభుత్వ హయా ంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథ కాలతో కూడిన ఫ్లెక్సీలు, కటౌట్లను పెద్ద సంఖ్యలో ఏర్పాట్లు చేశారు. పట్టణంలో సభ ప్రాంగణంలో గులాబీ తోరణాలు, పార్టీ జెండాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. దీంతో పరకాల పట్టణమంతా గులాబీ మయంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి యువత ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వ హిస్తూ అభివృద్ధి నినాదాలతో సభకు తరలి వచ్చారు. ట్రాక్టర్లు, డిసిఎం వ్యాన్లు, ఆటోల్లో సభకు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి రావడంతో సభకు అనూహ్య స్పందన లభించింది.

**ఆటపాటలతో సభలో అలరించిన కళాకారులు..**

పరకాల పట్టణంలో శుక్రవారం ప్రజా ఆశీర్వాద సభలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ సొమ్మన్న బృందం కళాకారులు ఆలపించిన పాటలు సభీకుల్లో ఉత్తేజాన్ని నింపాయి. సభ విజయవంతం కావడంతో పార్టీ నాయకులు, శ్రేణులు ఊపిరిపీల్చుకున్నారు. సభకు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు హాజరై భారాసాకు సంఘీభావం తెలిపారు. గత 10 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలోని పలు మండలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రచురించిన కరపత్రాలను సభ ప్రాంగణంలో పంచారు. సభావేదిక నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పరకాల నియోజకవర్గ అభివృద్ధి ఎదాతదంగా కొసాగాలంటే మళ్లీ ధర్మారెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపాలని కోరారు.

**పరకాల పట్టణంలో పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం....**

పరకాల పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న మైదానంలో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ పరిధిలోని నలుమూలల నుండి వేలాది సంఖ్యలో ప్రజలు గులాబిశ్రేణులు పట్టణానికి తరళిరావడంతో వెల్లంపల్లి రోడ్డు, పోస్టు ఆఫీస్, ప్రధాన రహదారి అంబేద్కర్ విగ్రహం, బస్టాండ్ సెంటర్, కాకతీయ థియేటర్ వద్ద ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ భారీ వాహనాలను దారిమల్లించారు పట్టణ శివారులోని వాహనాలను నిలిపివేయడంతో ప్రధాన రహదారులన్ని సభకు తరళివచ్చే జనాలతో కిక్కిరిసిపోయాయి.

**ఊపిరిపీల్చుకున్న పోలీసులు....**

ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ హాజరవుతున్న సభ కావడంతో పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. వేదిక వెనుక గేటువెనుకనుంచి వీఐపిలకు అనుమతించారు. బస్టాండు సెంటర్ కాకతీయ థియేటర్ నూతన మున్సిపల్ కార్యాలయం సీతారాంపురం మార్గంలో కార్యకర్తలను అనుమతించారు. వేదిక ముందు మహిళల కోసం ప్రత్యేక బ్యారక్‌లను ఏర్పాటు చేశారు. ఒకదాని తర్వాత మరోకటి బ్యారక్ ఏర్పాటు చేసి వచ్చిన కార్యకర్తలను ఒక్కో బ్యారక్‌ను వరుసగా నింపారు. అన్ని ద్వారాల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేశారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దు ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సమయంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోవడం సభ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఏ వాడనూ వదలొద్దు

**-రాజకీయ పార్టీల ప్రచార తీరు**
**-ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం**
**-ప్రణాళికతో ముందుకు సాగుతున్న నేతలు**

*(పరకాల -ప్రభాతవార్త)*

సార్వత్రిక ఎన్నికల ప్రచారం రోజురోజుకు పుంజుకుంటోంది. ఓటర్లను ప్రసన్నం చేసుకో వడానికి నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరికొంత మంది నాయకులు తమదైన శైలిలో వారిని ఆకర్షించుకోవడానికి ఎత్తులు వేస్తున్నారు. ఫలానా వ్యక్తి ఎవరి తాలుకా? ఎవరు చెబుతే వింటాడు? అనే కోణంలో సదరు వ్యక్తిని మచ్చిక చేసుకోవడానికి సకల ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు నిత్యవ మారు మూల గ్రామాల బాట పడుతున్నారు. మూకు మ్మడిగా ఆయా గ్రామాల్లోని వాడల్లో, గడప గడపకు వెళ్లి మీ ఓటు మాకే వేయాలని అడుక్కుంటున్నారు. ప్రచారంలో ఏ వాడను వదులొద్దని నియోజకవర్గ స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులకు నిత్యం గుర్తు చేస్తున్నారు.



**రోజుకు 6 ఊర్లు టార్గెట్...**

బరిలో ఉన్న ప్రదాన పార్టీల అభ్యర్థులు తాలుకూ నాయకులు తమ ప్రచారాన్ని ప్రణాళిక బద్దంగా కొనసాగిస్తున్నారు. రోజూ కనీసం 6 ఊర్లతో ప్రచారం నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొం దించి తమ తమ నాయకులను వెంటే సుకొని ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో వీరి వెంట తిరుగుతున్న కార్యకర్తలకు డబ్బులు, మద్యం సమయానికి టీ, టిఫిన్, భోజనం అందిస్తూ జారి పోకుండా నజర్ పెడుతున్నారు.

**గల్లీ లీడర్లకు పెరిగిన డిమాండ్..**

ఎన్నికల నేపథ్యంలో నిత్యం ప్రజల మధ్య ఉండే గల్లీ లీడర్లకు డిమాండ్ పెరిగింది. ఫలానా ఊరిలో వ్యక్తి చెబితే మద్దతు లభిస్తుందని తెలిసిన వెంటనే బడా లీడర్లు గల్లీ లీడర్లకు గాలం వేస్తున్నారు. రాత్రిళ్లు సైతం ఆయా గల్లీ లీడర్లతో మంతనాలు జరుపుతున్నారు. గల్లీ లీడర్లు సైతం స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు వారి స్వంత డిమాండ్లు సైతం నేతల ముందు పెడు తున్నారు. వీటన్నింటినీ నాయకులు ఒప్పుకుట్టే అంటూ వారి మద్దతు కూడబెట్టుకోవడానికి విఫల ప్రయత్నాలు చేస్తున్నారు.

**ప్రచార రథాల హోరు...**

ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపి ఏర్పాటు చేసిన ప్రచార రథాలు హోరెత్తి స్తున్నాయి. మండల కేంద్రంలోని ఆయా పార్టీల కార్యాలయాల నుంచి ఉదయం 6 గంటల నుంచే బయలుదేరి ఆ రోజు నాయకులు ప్రచారం నిర్వహిస్తున్న గ్రామానికి చేరుకొని రికార్డింగ్ పాటలతో తమ తమ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని జోష్ పెంచేలా పాటల రూపంలో ఓటర్ల చెవిన వేస్తున్నారు.

## గ్రామాల్లో ఓటర్ స్లీప్పుల పంపిణి

*చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో పలువురు అధికారులు, సిబ్బంది శుక్రవారం ఓటర్ స్లిప్పులను పంపిణి చేశారు. శాసన సభ ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో సంబంధిత ఎన్నికల, రెవిన్యూ బీఎల్‌వోలు ఓటర్ స్లిప్పుల పంపిణిని వేగవంతం చేశారు. తమకు నిర్దేశించిన పోలింగ్ బూతులలో అర్హులైన వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓటర్లకు స్లిప్పులు అందించారు. ఈ సందర్భంగా చీఫ్‌ప్లానింగ్ ఆఫీసర్, నోడల్ అధికారి జీవరత్నం మండలంలోని జల్లి గ్రామాన్ని సందర్శించారు. స్లిప్పుల పంపిణి ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎల్‌వోలు అప్రమత్తంగా ఉంటూ స్లిప్పులను పంపిణి చేయాలన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలన్నారు. సకాలంలో పంపిణి పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సూపర్‌వైజర్లు, అంజద్‌ఖాన్, పడిదెం శ్రీనివాస్, బీఎల్‌వోలు రజిత తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని ఎన్నికల ప్రచార సామాగ్రిపై చర్యలు

*మహబూబాబాద్, నవంబర్17, ప్రభాతవార్త*

ముందస్తు అనుమతులు పొందకుండా ఎన్నికల ప్రచార సామాగ్రిని ముద్రించినా, పంపిణీ చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక హెచ్చరించారు. శుక్రవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరపత్రాలు ముద్రించుటకు 5అనుమతులకు ధరఖాస్తులు తీసుకొని 2అనుమతులకు మాత్రమే ముద్రణ చేపట్టారని, 3అనుమతులు ముద్రణ చేపట్టాల్సి ఉందని ఎంసిఎంసి కన్వీనర్ డిపిఆర్‌ఓకు వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పర్యవేక్షిస్తూ పిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. కేసులు నమోదు చేయించాలని అధికారికి సూచించారు. సోషల్‌మీడియా పనితీరును నోడల్ అధికారి సురేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సమన్వయంతో సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తెచ్చి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంసిఎంసి కన్వీనర్, డిపిఆర్ఓ శ్రీనివాసరావు, మోడల్‌కోడ్‌ఆఫ్ కండక్ట్ అధికారిణి, జెడ్పి డిప్యూటి సీఈవో నర్మద, సోషల్‌మీడియా గ్రౌండ్‌వాటర్ అధికారి సురేష్, ఎంసిఎంసి సెక్షన్ అధికారి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కేంద్రాలను సందర్శించిన డిఎంహెచ్ఓ

*గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త*




మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలు, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి అంబరీష శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య మిషన్‌కు చెందిన అన్ని కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించి పలు సూచనలు చేసారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం, ఇమ్యునైజేషన్ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్స్ ఆయన పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి నాగేశ్వర్‌రావు, ఎస్‌యుఓ శ్రీనివాస్, పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశా

మొదటి పేజీ తరువాయి :

శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం వావిలాల గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కనిపించిన చిన్నపిల్లలను వృద్దులను, మహిళలను పలకరిస్తూ ప్రచారం సాగింది. గౌడన్నలు తీసుకొచ్చిన కల్లు రుచి చూశారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ నాకు మంగళహారతులతో బతుకమ్మలతో డోలు, డప్పు వాయిద్యాలతో ఇంతటి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం వావిలాల





గ్రామానికి వచ్చే రహదారులన్ని ఊరిలోపల వాడవాడలన్ని సీసీ రోడ్లు వేయించానన్నారు. మన నియోజకవర్గంలో నీటి చుక్క రాకుండ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి జైలుకు వెళ్లిన సరే మన ఎస్సా రెస్పీ కాల్వకు నీళ్లు తెప్పించడం వల్ల ఈ రోజు మన గ్రామాలన్ని పచ్చని పొలాలతో కళకళలాడు తున్నారు య న్నారు. కరెంటు లేక ఏ రకమైన సాగు లేక పొలాలన్ని బీడుబారిపోయాయి. అలాంటిది 24గంటల కరెంటుతో సాగునీరు తెచ్చుకు న్నామన్నారు. ఇంకా రైతుబంధు, దళితబంధు, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాలు అభివృద్ధి చెందే పథకాలు చాలా తీసుకొచ్చామన్నారు. మీ కష్ట కాలంలో కరోనా సమయంలో మిమ్మల్ని ఆదు కున్నాము. కొన్ని కోట్లు ఖర్చుపెట్టి ఇంజక్షన్లను ట్రీట్మెంట్ చేయించుకున్నానన్నారు వేలాది మంది మహిళలకు కుట్టుమిషన్లు ట్రేనింగ్ ఇప్పించి సంగెం టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు ఇప్పిం చాను, ఇంకా ఇప్పిస్తానన్నారు. యువకులకు 23వేల డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించి వారి భవి ష్యత్ కోసం బీమా చేయించానన్నారు. ప్రతి గ్రామంలో 70 - 80 మంది చదువుకున్న యువతీ యువకులకు వారి





స్కిల్స్ కు తగిన విధంగా హైదరా బాద్‌లో ట్రేనింగ్ ఇప్పించి వారికి తగిన జాబ్ ఇప్పిస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉషా దయాకర్‌రావు, స్థానిక మండల గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి

## -కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ రెవిన్యూ కాలనీ, వడ్డేపల్లి పరిధిలో బిఎల్వోలు, ఓటర్లకు ఓటరు స్లిప్పులను పంపిణి చేస్తుండగా ఆయా కాలనీల్లో కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లను వారి ఇళ్ల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ సిక్తానట్నాయక్ శుక్రవారం కలిశారు. రెవిన్యూ కాలనీలో ఓటరు అయినా సంధ్యారాణి, ఎక్సైజ్ కాలనీ, కూరగాయల మార్కెట్ సమీపంలోని సయ్యద్, మజహార్‌హుస్సేన్, వడ్డేపల్లి గవర్నమెంట్ స్కూల్ సమీపంలో ఉన్న రమాదేవిలను వారి వారి ఇళ్ల వద్దకు వెళ్లి కలెక్టర్ మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబంలో ఎంతమంది ఓటర్లు ఉన్నారని, ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేస్తారు. ప్రతి ఎన్నికల సమయంలో ఓటు వేస్తు న్నారా, ఓటరు లిస్టులో ఉన్న వివరాలు, ఓటర్లు స్లిప్ ఎప్పుడు అందించారనే వివరాలను సంధ్యారాణి, సయ్యద్ మజహార్‌హుస్సేన్, రమాదేవిలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి హనుమకొండ రెవిన్యూ డివిజన్ అధికారి ఎల్.రమేష్, సివిల్ సప్లే అధికారి ఉమారాణి, హనుమకొండ తహసీల్దార్ విజయకుమార్, కృష్ణ, షాజిద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని భూపతిపేట వద్ద నిర్వహిస్తున్న ఎస్ఎస్‌టి చెక్‌పోస్టు వద్ద కొనసాగుతున్న వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం రాత్రి గూడూరు పోలీసులు మంత్రి సత్యవతిరాథోడ్ వాహనాన్ని నిలిపి తనిఖీ చేసారు. మానుకోట నుండి వరంగల్‌వైపు వెళుతున్న మంత్రి కారును తనిఖీలో భాగంగా నిలపిన పోలీసులు కారును క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు. వాహనంలో ఉన్న మంత్రి సత్యవతిరాథోడ్ తనిఖీ పోలీసులకు సహ కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఫణిధర్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని మైలారం గ్రామం చక్రుతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు అమర్ సింగ్ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ తనయుడు ఎర్రబెల్లి ప్రేమ్ చందర్ రావు, మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావులు నివాళ్లు అర్పించి,కుటుంబ సభ్యు లను పరా మర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ లేతాకుల సుమతి యాదవ రెడ్డి, బిల్లా సుభాష్ రెడ్డి, బోజ్యా నాయక్‌పాల్గొన్నారు.






## చిన్నారులతో వరంగల్ సిపి ముచ్చట్లు

వరంగల్ క్రైం నవంబర్ 17 ప్రభాతవార్త:



వరంగల్ కమీషనరేట్ పరిధిలోని నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిహద్దులో గురు వారం పోలీస్ చెక్ పోస్ట్ తనిఖీ చేసే సమయంలో స్కూల్ నుండి ఇంటికి తిరిగి వెళుతున్న చిన్నారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కొద్ది సేపు ఆగి చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఏమి చదువుతున్నారు, పెద్దయిన తరువాత ఏమి అవుదామని అనుకుంటున్నారని పలు ప్రశ్నలు సిపి చిన్నారులను అడిగారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి అందరికి ఆదర్శంగా నిలవాలని సూచిస్తూ పోలీస్ కమిషనర్ చిన్నారులకు ఆశీస్సులు అందించ్చారు.

## తల్లి తండ్రులు అడ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

..సిడిపిఓ స్వరూప

ఎల్కతుర్తి నవంబర్ 17 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో భిమదేవరపల్లి ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భేటి పడావో భేటీ బచావో కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అధికారి స్వరూప మాట్లాడుతూ కిశోర బాలికల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని లింగ నిర్ధారణ లింఘా విభేదాలు చెయ్యడం చట్టరీత్య నేరమని ఆడపిల్లలపై వివక్షత చూ పకూడధని ఈ సంధర్బంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓతో పాటు ఐసిపిఎస్ అధికారి సునీత సూపర్ వైజర్ శిరీష్. సుజాత. కాళ్యాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్ధిని విద్యార్ధిని విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.


## వ్యాసరచన పోటీలో ఉత్తమ బహుమతి పోందిన హింగే లక్కీ

ఎల్కతుర్తి నవంబర్ 17 ప్రభాతవార్త:



మండలంలోని ఇంద్ర నగర్ సమీపంలో ఉన్న తెలంగాణ మోడల్ పాఠ శాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో 9వ తరగతి చదువుతున్న లక్కీ కి ప్రథమ స్థానం వచ్చిం దని పాఠశాల ప్రిన్సిపాల్ భయ్యా సునీత తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాస్త్ర ఉపాధ్యాయుల పోరం సహకారంతో మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశాన్ని జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేయగా సూరారం గ్రామానికి చెందిన ఇంగే చిట్టి ప్రథమ స్థానంలో ఉండి బహుమతిని అందుకున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ మోడల్ పాఠశాల యాజమాన్యం గ్రామస్తులు ప్రతిభ కనబరిచిన హింగే చిట్టిని అభినందించారు.

జనగామ వార్త



# జాతీయ ప్రకృతి దినోత్సవం సందర్భంగా ఉపన్యాస పోటీలు

*జనగామ టౌన్, నవంబరు 17 (ప్రభాతవార్త) :* జాతీయ ప్రకృతి దినోత్సవం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ వారి సౌజన్యంతో జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలను శుక్రవారం జనగామ పట్టణంలోని స్థానిక ఏకశిల బీఈడీ కళాశాలలో నిర్వహించారు. జనగామ జిల్లాలోని మండలస్థాయిలో మొదటి, రెండవ బహుమతి పొందిన విజేతలు ఈ జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా "మానవ జీవితంలో ప్రకృతి పాత్ర" అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో వివిధ మండలాల విజేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రకృతిని రక్షించుకొని మనం ప్రకృతికి అనుగుణంగా జీవించడం ఎంతో అవసరం అని తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సాంఘీకశాస్త్రం ఫోరం కృషిని అభినందించారు. జిల్లాస్థాయిలో మొదటి బహుమతిని పట్టణంలోని ధర్మకంచలోని జడ్పీ ఉన్నతపాఠశాలకు చెందిన కె.ఐశ్వర్య గెలుపొందగా, రెండవ బహుమిని పాలకుర్తి మండలం వావిలాలలోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎస్.వైష్ణవి, మూడవ బహుమతిని రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎస్.కిరణ్మయి గెలుపొందారు. కాగా, మొదటి బహుమతికి రూ.3వేలు, రెండవ బహుమతికి రూ.2వేలు, మూడవ బహుమతికి రూ.1వేయి నగదు అందచేయడం జరిగిందని తెలిపారు. పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి విజేత రేపు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓ తోటరాజు, ఎఎస్‌సి రమేష్, జీసీడీవో గౌసియాబేగం, సోషల్‌ఫోరం జిల్లా ఇన్‌చార్జిలు మొర్రి కనకయ్య, వెంకటేశ్వర్లు, భవాని తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసోమేశ్వర ఆలయంలో శ్రీసుబ్రహ్మణ్యస్వామికి విశేషపూజలు

*పాలకుర్తి, నవంబరు 17 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం నాగుల చవితిని పురస్కరించుకుని శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

*జఫర్‌గడ్, నవంబరు 17 (ప్రభాతవార్త) :*




ప్రతీపౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలో జూనియర్ కళాశాల మోడల్స్కూల్ విద్యార్థులచే ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల నుంచి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థులచే నినాదాలు చేసుకుంటూ అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిర్భయంగా తమ ఓటును నచ్చిన వ్యక్తికి వేసుకునే స్వేచ్ఛ ఉందన్నారు. 18సంవత్సరాలు నిండిన వ్యక్తి తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడకూతురు పెళ్లికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, నవంబరు 17 (ప్రభాతవార్త) :* మండలంలోని కొన్నె గ్రామానికిచెందిన యాట నరసయ్య-నర్సవ్వ దంపతుల కుమార్తె శిరీష వివాహానికి కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకటగౌడ్ శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడంలో తనవంతుగా ముందుంటానని తెలిపారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు చైతన్య కార్యక్రమం

*పాలకుర్తి, నవంబరు 17 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో డబ్బులకు ఓట్లు అమ్ముకోవద్దని, దోపిడీ పార్టీలకు ఓట్లు వేయవద్దని ప్రజల తరుపున పోరాటం చేసే పార్టీకి మాత్రమే ఓటువేయాలని రిటైర్మెంట్ ఐఎఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు.

## మృతురాలకు నివాళ్ళర్పించిన వైస్ ఎంపిపి

*నెల్లికుదురు, నవంబర్ 17, (ప్రభాతవార్త)*



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన గాదరి ఎల్లమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో స్థానిక వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ మృతురాలు భౌతిక దేహనికి పూలమాలలు వేసి, నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల మల్లేషం, జెల్ల యాకన్న, శంకర్, చెన్న బోయిన శ్రీనివాస్, పెరుమాండ్ల ప్రదీఫ్, జెల్ల ఉపేందర్, చింతకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో హరీష్‌రావు సోదరుడు పూజలు

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :* దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు సోదరుడు బీఆర్ఎస్ పార్టీ అడ్వైజరీకమిటీ చైర్మన్ తన్నీరు మహేష్‌రావు శుక్రవారం సాయంత్రం సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. ముందుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రైతు నాయకుడు చిన్నబండిరేవు గ్రామానికి చెందిన సాగి శ్రీనివాసరాజు స్వగృహంలో శ్రీనివాసరాజును కలిసి భద్రాచలం నియోజకవర్గ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి వద్ద గోదావరి నదిపై ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తే ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ రైతులకు జరిగే మేలుపై హరీష్‌రావు సోదరుడు మహేష్‌రావుకు సాగి శ్రీనివాసరాజు వివరించారు.

## జెఎన్‌టీయుహెచ్ ఫలితాలలో విజయ దుంధుబి మ్రోగించిన ఎస్‌బిఐటీ విద్యార్థులు

*ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 17, ప్రభాతవార్త :* జెఎన్‌టీయుహెచ్ తాజాగా విడుదల చేసిన మొదటి సంవత్సర, 2వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబడటమే గాక యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో వెల్లంకి రాజశ్రీ 9.8, ఎస్‌జీపీఏ ఎండి ఆయేషా 9.7, సాయిదీప్తి 9.6, ఎస్‌జీపీఎ సాధించి ఖమ్మం జిల్లాలోనే మరి ఎవ్వరికి సాధ్యంకాని అత్యేత్తమ ర్యాంకులను యూనివర్శిటీ స్థాయిలో సొంతం చేసుకున్నారని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి విజయానికి తోడుగా వెన్నంటి ఉండి... ఎప్పటికప్పుడు వాళ్ళ సందేహాలను నివృత్తి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలతో పాటు ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.... అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం వల్లనే ఈ విజయం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో మరిన్ని విజయాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ అమితాబ్‌జీ, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా॥ ఎవీవీ శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జి రవీంద్రబాబు, డా॥ ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు స్లిప్‌లు, గైడ్స్ పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17 :* ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండల కేంద్రంలో ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్‌ల పంపిణీ ప్రారంభించారు. మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, సిబ్బందితో కలిసి ఇంటింటికి ఓటర్ స్లిప్‌లు, గైడ్‌లు అందజేశారు. ఏఈ రెనాల్డ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులమ్మకు ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17 :*



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో నాగుల చవితి సందర్భంగా శుక్రవారం నాగులమ్మ ఆలయంలో పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సే బీఆర్ఎస్ లక్ష్యం

- బీఆర్ఎస్‌తోనే సింగరేణి మనుగడ
- మరొక్కసారి అవకాశం ఇవ్వండి... మీ వెంటే ఉంటా
- బొగ్గుగనుల్లో వనమా విస్తృత ప్రచారం







**కొత్తగూడెం, నవంబర్ 17 – ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా వెంకటేశ్వరరావు శుక్రవారం జీకేవోసీ, పీవీకే 5గని, ఏరియా వర్క్‌షాప్ గేట్ బయట టీబీజీకేఎస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటును అభ్యర్థించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌లో వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సింగరేణి కార్మికులపై ఉన్న ప్రేమ, గౌరవంతో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన సింగరేణి కార్మికులు మీద ఉన్న అభిమానంతో అనేక హక్కులు, సౌకర్యాలు, సింగరేణిలో అమలు చేస్తున్నారని అన్నారు. ఇక నేను ఇక్కడే పుట్టిన ఈ ప్రాంతం వాడిగా కొత్తగూడెం ఏరియా కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కష్టాలను, ఆపదలను తొలగించడానికి ముందుండి పోరాటం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. 20 సంవత్సరాలు క్రితం 5బీ గనిని మూసివేయాలని యాజమాన్యం చూస్తే తాను ఆమరణ నిరాహార దీక్ష చేసి అడ్డుకున్నానని, అదే విధంగా వీకే 7 మైన్ మూసివేస్తే ఆ మైన్ కార్మికులు, ఇతర ఏరియాలకు బదిలీలు కాకుండా ఇక్కడే సర్దుబాటు చేయించడం జరిగిందని అన్నారు. వీకేవోసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇళ్లస్థలాలు కూడా ఇప్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జేవీఎస్ చౌదరి, బదావత్ శాంతి, ఎండీ రజాక్, కూసన వీరభద్రం, కాపు కృష్ణ, ఉమర్, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గౌస్, తొగరు రాజశేఖర్, గోపు కుమార్, పోశం శ్రీను, గడప రాజయ్య, బుటిక రాజేశ్వరరావు, మోహన్‌రెడ్డి, జలిలన కిరణ్, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్‌లో జిల్లా విద్యార్థుల ప్రభంజనం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 17 – ప్రభాతవార్త:**
ఈ నెల 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన కళా ఉత్సవ్ 2023 రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుంచి పాల్గొన్న 17 మంది విద్యార్థుల్లో 11 మంది బహుమతులు గెలుచుకున్నారని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని అన్నారు. ఈ నెల 13వ తేదీన కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించిన 17 మంది బృందాన్ని రాష్ట్రస్థాయికి పంపించడం జరిగిందని డీఈవో చెప్పారు. వీరు రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనపర్చి జిల్లాకు మంచిపేరు సాధించడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలిపారు. వచ్చేనెల మొదటి వారంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు.

## ప్రతి ఓటరుకు సమాచార స్లిప్‌లు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

**-రిటర్నింగ్ ఆఫీసర్ ఆదర్శ్ సురభి**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



112-ఖమ్మం నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు సమాచార స్లిప్‌లు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఖమ్మం ఎన్‌టీఆర్ సర్కిల్ బ్యాంక్ కాలనీ, రోటరీ నగర్, పరిసర ప్రాంతాల్లో ఓటరు సమాచార స్లిప్‌లు పంపిణీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటరు స్లిప్‌లో పోలింగ్ బూత్ పేరు, క్రమసంఖ్య, పార్ట్ వివరాలు ఉంటాయన్నారు. ఓటరు సమాచార స్లిప్‌లో గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్‌తో పాటు, ఓటరు గైడ్, సివిజిల్ యాప్‌పై రూపొందిన కరపత్రాన్ని ఇవ్వాలన్నారు. ఎవరి ఓటరు స్లిప్‌లు వారికే ఇవ్వాలని, రశీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు వేసే విధానం, నైతికతతో, స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ గురించి అవగాహన కల్పించి, యాప్ డౌన్లోడ్ చేసుకునులా చైతన్యం తేవాలన్నారు. డబ్బు, మద్యం ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ఓటు హక్కును న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈనెల 30న పోలింగ్ తేదీ నాడు జరిగే పోలింగ్ ప్రతి ఓటరు ఓటు వేయాలని ఆర్ఓ తెలిపారు.

# గ్రామాల్లో రేగా కాంతారావు విస్తృత పర్యటన





## మండలంలో కారు స్పీడు

**ఆళ్లపల్లి నవంబర్17ప్రభాతవార్త:**
తెలంగాణ ఎన్నికలలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పినపాక నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగాకాంతారావు శుక్రవారం మండలంలో అన్ని గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. గ్రామాలలో మహిళలు ప్రజలు కెసిఆర్ పెట్టిన పథకాలు రేగాకాంతారావు చేసిన అబివృద్ధి పనుల గుర్తుపెట్టుకోని గ్రామాలలో ప్రజలు ఎమ్మెల్యేరేగాకాంతారావుకి స్వాగతం పలికారు. బ్యాండు చప్పులతో మహిళలు పూల వర్షం కురిపించారు. ప్రతిగ్రామంలో ప్రజలకు గడపగడపకు ప్రచారంతో ఎన్నికల మాకయని పోస్ట్‌లో ఉన్న పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్ధించారు. కేసిఆర్ బీమాతో ఇంటింటికి దీమా అని కేసిఆర్ నాయకత్వం రాష్ట్రప్రజలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే రేగాకాంతారావు అన్నారు. గడిసిన పది సంవత్సరాలలో కేసిఆర్ హయామంలో ఎంతో అబివృద్ధి జరిగిందని కేసిఆర్ పెట్టిన పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందుతున్నాయని వార న్నారు. అబివృద్ధి దిశలో అనుకున్నదానికంటే ఎక్కువ అబివృద్ధి జరిగిందని ఈ ఎన్నికల్లో కారు గుర్తుకి ఓటు వేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి కొంద్రు మంజు భార్గవి, మండల ఆధ్యక్ష కార్యదర్శులు పాయం నర్సింహరావు, ఎస్కే బాబ, ఉపాధ్యక్షుడు కొమరం వెంకటేష్ సర్పంచులు, రైతుసమన్వయ కమిటిఅధ్యక్షుడు కొమరం వెంకన్న, పినపాక యూత్ ప్రదానకార్యదర్శి సయద్ ఆరీప్, జిల్లా మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఆదాం, కోప్రేట్యూ చెర్మెన్‌గొగ్గెల రామయ్య ప్రవీణ్, ఖయ్యుం కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గోన్నారు

## బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్‌లు

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 17 – ప్రభాతవార్త:**



మండలంలోని ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు వనమా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం సర్పంచ్ జర్పుల లాలు, వేపల గడ్డ సర్పంచ్ సేవా జ్యోతి, లాలుతండా సర్పంచ్ గంగా శ్రీను కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి వనమా వెంకటేశ్వరరావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా (ఖరీఫ్ 2023 -2024) ధాన్యం కొనుగోలు చేయుటకు గాను, చర్ల, లింగాపురం, జీ.పీ.పల్లి, కొయ్యూరు, ఉప్పరిగూడెం, దోసిళ్ళపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సంఘ కార్యదర్శి ఎస్డీ జిలాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు గ్రేడ్ ఏ రకం రూ.2203లు, సాధారణ రకం రూ.2183లు పొందాలంటే రైతులు పండించిన వరి పంటను తమ తమ కళ్ళాలలో 17 తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టుకుని తదుపరి సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్యాడీ క్లినర్ నందు శుభ్రపరిచిన తదుపరి కాటాలు వేయబడునని తెలియజేశారు. రైతులు ఏఈవో నుండి టోకెన్ తీసుకొనవలెనని, తమ వెంట పట్టాదారుపాసుపుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లను తమ వెంట తీసుకుని రావాలని తెలియజేశారు. కావున రైతులు పండించిన పంటను మధ్యవర్తులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని మద్దతు ధర పొందాలని సూచించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత కార్మికులుగా గుర్తించాలి

భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను శాశ్వత కార్మికులుగా గుర్తించాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత పది సంవత్స రాలుగా పార్లమెంట్, అసెంబ్లీలలో జాతీయ విధానాల ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని, ప్రజల ధనంతో నిర్మించబడిన పరిశ్రమలను గుత్తేదారులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పాలకుల విధానాల మూలంగా శాశ్వత కార్మికులు తగ్గుముఖం పట్టి కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతున్నారని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనంతో పాటు కనీస సదుపాయాలను కల్పించకుండా నామమాత్రంగా వేతనం చెల్లించి శ్రమదోపిడికి



పాల్పడుతున్నారని, ఉచిత విద్య, వైద్యం వంటి అనేక సౌకర్యాలను కల్పించటం లేదని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికు లను క్రమబద్ధీకరించాలని, వచ్చే ఎన్నికల్లో సామాజిక దృక్పథంతో కార్మికులకు న్యాయం చేసే నాయకుడిని ఎన్నుకోవాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## 108,102 అంబులెన్స్‌ల తనిఖీ

భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



భూపాలపల్లి 100 బెడ్స్ ఆసుపత్రిలో గల 108, 102 అంబులెన్స్‌లను శుక్రవారం జిల్లా మేనేజర్ మేరుగు నరేష్ తనిఖీ చేశారు. అంబులెన్స్‌లలో మెడికల్ ఎక్విప్‌మెంట్స్, మెడికల్ స్టాక్ వాటి యొక్క పనితీరు, వెహికిల్ కండిషన్, ఇప్పుడున్న అత్యాధునిక టెక్నాలజీ గురించి 108 సిబ్బందికి వివరించారు. కేసు రాగానే తొందరగా రెస్పాండ్ కావాలని సూచించారు. ఇందులో 108 సిబ్బంది, ఈఎంటీ సతీష్, పైలట్ ప్రవీణ్‌కుమార్, విజయ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు మృతి

భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, పిఆర్‌టియు నాయకులు మందల చంద్రారెడ్డి (80) అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందాడు. గొర్లవీడు గ్రామానికి చెందిన చంద్రారెడ్డి ఉపాధ్యాయ వృత్తితో పాటు పిఆర్‌టియు మండల అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేశారు. అంతే కాకుండా జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులుగా కొనసాగుతున్నారు. కాగా ఆయన మృతి పట్ల సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి, నాయకులు గాదం పోచయ్య, పిఆర్‌టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి తదితరులు సంతాపం ప్రకటించారు.

## తొలిమెట్టుతో నూతన ఒరవడి

భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

తొలిమెట్టు కార్యక్రమం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు నూతన ఒరవడిని సృష్టిస్తుందని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు ఏర్పాటు చేసిన పిల్లల కోసం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్లు సామాజిక సేవలో ముందుండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు చదవటం, రాయటం వంటి విషయాల్లో పరిజ్ఞానం పెంపొందించటం కోసం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి గౌరి, డాక్టర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్ పగటి కలలు కంటున్నారు

-దోపిడి పాలనకు చరమగీతం పాడుదాం

-మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17 :

తెలంగాణ రాష్ట్రానికి మూడో సారి కూడా తానే ముఖ్యమంత్రిని కాబోతున్నానని కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కలలు కంటున్నారని, కేసీఆర్ కలలను కల్లలు చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణం కట్టుకుని ముందడుగు వేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ కో-ఛైర్మన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు ఇచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మణుగూరు కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరైన



కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దోపిడి పాలనకు అంతం పలకాలని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కార్యక్రమానికి హాజరైన జన సందోహాన్ని ఆయన అభ్యర్థించారు. పినపాక నియోజకవర్గంలో అధికార మదంతో స్థానిక ఎమ్మెల్యే, ఆయన అనుచరులు చేస్తున్న ఆగడాలను అడ్డుకట్ట వేయాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన ఆవశ్యకత స్థానిక ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. 6 గ్యారంటీలతో తెలంగాణ ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఏ మాత్రం వెనకడుగు వేయబోదని పొంగులేటి హామీ ఇచ్చారు. భూ కబ్జాలు, ఇసుక మాఫియా, దోపిడి నుండి ప్రజలకు విముక్తి కలగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



-రాహుల్‌గాంధీ కార్నర్ మీటింగ్‌కు వెళ్తుండగా ఘటన

అశ్వాపురం,నవంబర్17,ప్రభాతవార్త

మండలపరిధిలోని కళ్యాణపురం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా పలువురికి గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ శుక్రవారం మణుగూరులో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌కు జగ్గారం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ట్రాక్టర్‌లో బయలు దేరారు.కళ్యాణపురం వరకు వెళ్ళాక ట్రాక్టర్ టైరాడ్ ఎండ్ ఊడిపోవడంతో ట్రక్కు అదుపుతప్పి బోల్తాపడటంతో సోడె వెంకటేశ్వర్లు(55) బలమైన గాయాలు కాగా ఆరుగురికి స్వల్ప గాయాలు కావడంతో మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వెంకటేశ్వర్లు మృతిచెందాడు. క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మణుగూరు నుండి భద్రాచలంలోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు భరోసానిచ్చిన పొంగులేటి

ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ శుక్ర వారం మణుగూరులో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌కు వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ట్రక్కు బోల్తాపడటంతో కాంగ్రెస్ కార్యకర్త ఒకరు మృతిచెందగా ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకు అండగా వుంటానని ఖర్చంతా భరిస్తానని పార్టీ నాయకుడు బట్టా



విజయ్‌గాంధీతో చరవాణిలో మాట్లాడి భరోసా కల్పించారు.

## ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ

ఖమ్మం,నవంబర్ 17, ప్రభాతవార్త :

నూతన కలెక్టరేట్‌లో నిర్వహించబడుతున్న ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌కి వచ్చే ఫిర్యాదులు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఏ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 367ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు, 1950టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 616కాల్స్ వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టు స్ట్రాంగ్ రూమ్‌లపై నిఘా పెట్టాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద ప్రభుత్వ వాహనాలు పోలీస్ , అంబులెన్స్ అభ్యర్థుల రాజకీయ పార్టీ ప్రతినిధుల వాహనాలు తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ఏ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





**మహబూబాబాద్, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి శివారు సోమ్లతండా గ్రామపంచాయతీకి చెందిన మాజీ ఎంపిటిసి భూక్య కళ్యాణిహరిబాబు, బిఆర్ఎస్ మహిళ మండల నాయకురాలు లకావత్ పద్మలతోపాటు 300మంది శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ క్యాంపు కార్యాయలంలో కాంగ్రెస్‌లోచేరగా వారికి మురళినాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లకావత్ పద్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గత పది సంవత్సరాల నుండి చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతం కోసం ఆహర్నిశలు కృషిచేసినా ఫలితం లేదని కనీస గౌరవం కూడా ఇవ్వడంలేదని మనోవేదనకు గురై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్‌లో డబ్బులు ఉన్నవారికే పదవులు వస్తాయని పార్టీకోసం పనిచేసే వారికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. అనంతరం డాక్టర్ మురళినాయక్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కాంగ్రెస్‌లోకి వలసలు వస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరిని కంటికిరెప్పలా కాపాడుకుంటూ వారికి సముచితస్థానం కల్పిస్తామని హామి ఇచ్చారు. సమయం తక్కువ ఉన్నందున పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరు యుద్ధసైనికుల్లా పనిచేసి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శంకర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు**

**25వ వార్డులో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ఇంటింటి ప్రచారంలో భాగంగా 25 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముస్తాఫా, మహలంభిల ఆధ్వర్యంలో సుమారు 100మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ సతీమణి ఉమ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానుకోటలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిలతో మరికొన్ని పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు ఖాయమైందన్నారు. గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను మర్చిపోయారని మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నివర్గాలకు సమన్యాయం చేస్తామన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలన్ని అర్హులైన వారికి అందజేయకుండా తన అనుచర వర్గానికే పంపిణీ చేశారని దీంతో పేద,బడుగు,బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుల్లా ఈ పదిరోజులు కష్టపడి మీ అమూల్యమైన ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. పార్టీలో చేరిన వారిలో బొళ్ల వెంకటరమణ, ఎం.డి రేష్మా, నారాయణ, హిమామ్, సలాం, యాకుబ్, అహ్మద్, బద్రినాద్, దత్తు, మార్త రవి, వీరన్న, వీరభద్రం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లకావత్ పద్మ, పిట్టల జగన్, ఉపేందర్, సాంబయ్య, సలీం, అమీర్, మంద శంకర్, తండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలకు యాక్షన్‌ప్లాన్



**మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త**

రాబోయే మార్చి -2024పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలకై పాఠశాల స్థాయిలో యాక్షన్‌ప్లాన్ తయారుచేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో యాక్షన్‌ప్లాన్ తయారుచేయాలని దాని ప్రకారం వెనుకబడిన తరగతులను గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతిరోజు వేకప్‌కాల్ చేయాలన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన అభ్యాస దీపికల ప్రకారం వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతి పాఠశాలలో 100శాతం రిజల్ట్ కొరకు ప్రణాళిక తయారుచేసి దాని ప్రకారం పాఠశాల తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఎడి రాజేశ్వర్, ఎసిజిఈ మందుల శ్రీరాములు, ఏఎంవో అజాద్‌చంద్రశేఖర్, డిసిబి సెక్రటరీ విజయ్, సుశీల, డిఎస్ఓ అప్పారావు, ప్రధానోపాద్యాయులు శంకర్‌నాయక్, డిసిబి అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

మండలంలోని వేంనూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సోసైటి సహకారంతో అయినవోలు ఉపేందర్ స్మారకార్థం విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టు, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సోసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సహకారం అందించుటకు తమ సంస్థ ఎప్పుడూ ముందుం టుందన్నారు. పాఠశాల ప్రధానోపాద్యా యుదు చీకటి ఉపేందర్ మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటి ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాద్యాయులు సిహెచ్ స్వామినాధ బాబు, రాచకొండ ఉపేందర్, కొడెం శ్రీనివాస్, ధరావత్ వీరన్న, మంజుల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

-------

# పాలేరు గడ్డపై గులాబి జెండా ఎగరటం ఖాయం: కందాళ





**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతో పాటు పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అబ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని పాలేరు గడ్డపై గులాబీ జెండా తప్ప ఏ జెండా ఎగరదని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పైనంపల్లి ధరావత్ తండా ఆల్ తండా, జూపెడ బంధం పల్లి బీరోలు, ఏలూరివారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కందాళకు గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతితో కంంకుమ తిలకం దిద్ది ఘనంగా నీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 70సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో తెలంగాణ రాష్ట్రం ఏమీ అభివృద్ధి చెందలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో అభివృద్ధి ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు రహదారులు రాష్ట్రాల్లో కావాల్సిన మౌలిక వసతులతో పాటు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధి కొరకు చేశారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి దీవించాలని ఆయన కోరారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**కురవి, నవంబర్17,ప్రభాతవార్త**

మండలంలోని చింతపల్లి జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలో కొత్తూరు(సి)కి బదిలీపై వెళ్లిన ఇస్లావత్ లచ్చిరాంనాయక్, కొత్తూరు(సి) నుండి జమాండ్లపల్లికి బదిలీపై వెళ్లిన గుగులోతు కిషన్‌లను చింతపల్లి ప్రధానోపాద్యాయుడు బానోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం తోటి ఉపాద్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు ధరావత్ వెంకన్న, నిరంజన్, యాకుబ్, ఉపాద్యాయులు ప్రదీప్‌కుమార్, సురేష్, విజయ్, తాతారావు, మాదవరావు, అస్మత్‌పాషా, సంధ్యారాణి, అంజద్‌పాషా, అమితాబచ్చన్, బాలాజీ, కుమారస్వామి, ఆదిరెడ్డి, అనిల్‌కుమార్, శ్రీలక్ష్మి, లలిత, ప్రశాంత్, వీరన్న, రయేసాబేగం, జయ, లత, రిచా, సరిత, శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టును పూర్తిస్థాయిలో అమలు చేయాలి



**మహబూబాబాద్ రూరల్, నవంబర్17, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎంఈవో పూల్‌చంద్ అన్నారు. శుక్రవారం జెడ్పిహెచ్ఎస్ ఈదూలపూసపల్లిలో ఏర్పాటు చేసిన స్కూల్‌కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు నిర్వహణపై చర్చించామన్నారు. అభ్యసన ఫలితాలు, బోధనా ప్రక్రియ, గ్రంథాలయ పిరియడ్ నిర్వహణ, మాదిరిపాఠం, టిఎల్ఎం తయారి తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి స్థాయిలను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**మహబూబాబాద్, నవంబర్17, ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వికాస తరంగిణి జిల్లా కోశాధికారి, వాసవిక్లబ్ జిల్లా ప్రొగ్రాం ఆఫిసర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా రీజియన్ చైర్మన్ కొండ్లె వెంకటేశ్వర్లు-వీరకుమారి దంపతులు స్థానిక నైన్‌పోర్షన్ సమీపంలో ఉన్న పుట్టలో పాలుపోశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం వెంట భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పరవశించిపోయారు.

# ఆశీర్వదించండి... అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

## - పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ, నవంబర్ 17, ప్రభాతవార్త

నెక్కొండ మండలాన్ని ఎన్నో సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశానని ఇక ముందు కూడా అభివృద్ధి దిశగా ఎన్నో పనులు చేపట్టాల్సి ఉంది మీ ఆశీర్వాదంతో వాటన్నింటిని పూర్తి చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గ్రామాలలో వాడ వాడన సీసీ రోడ్డు, మండలాలను, అనుబంధం చేసి బిటీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, మహిళా భవనాలు ఇచ్చిన పెద్దన్న కారు గుర్తుకే మా ఓటు అంటూ





ప్రతిజ్ఞ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వస్తేనే మన రాష్ట్ర బ్రతుకులు బాగుపడుతాయన్నారు. నెక్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి సీసీ రోడ్డు వేయించిన ప్రధానంగా మండలానికి అనుసంధానం చేసే బీటీ రోడ్లను కూడ మంజూరు చేయించిన, అవి కూడా ఊర్తి కావొచ్చాయి. గౌరవ కేసిఆర్ మొన్న నర్సంపేట బహిరంగ సభలో ఇచ్చిన హామీ ప్రకారం దళితబందు, గిరిజన బందు కూడా అమలు చేసి తీసుకువడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రూ. 400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. నెక్కొండ మండలంలో ఉన్న అసైన్డ్ భూములను రెగ్యూలరైజ్ చేసి పట్టాలను కూడా అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ, గ్యారంటీ లేని పార్టీ అన్నారు. వాళ్ల ఇచ్చేది ఆరు గ్యారంటీలు కాదు. ఆరు మోసాలు అన్నారు. సరైన నాయకుడు లేని, అవగాహన లేని మోసపూరితమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు గ్యారంటీ మన కేసిఆర్ అభివృద్ధి కేఆర్ ఆఫ్ అడ్రస్ కేసిఆర్ అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన రోగులు వచ్చిన మీ మధ్యనే నిలబడ్డ వ్యక్తిని నేనన్నారు. అసలు ఈ నాలుగేండ్లలో కాంగ్రెస్ నాయకుడు ఎప్పుడైనా ఈ నెక్కొండ మండలానికి వచ్చాడా అన్నారు. వాళ్ల అధికారంలోకి వస్తే అభివృద్ధి అటకెక్కుతుంది. అదే నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా అన్నారు. ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్ ప్యాక్స్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, సంగని సూరయ్య, కొమ్ము రమేష్ యాదవ్, కోమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, కొణిటేజి బిక్షపతి కారింగుల సురేష్ పాల్గొన్నారు.





## ప్రజాస్వామ్యం పరిరక్షణకు యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్యం పరిరక్షించుకోవడానికి యువత నడుం బిగించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని స్వీప్ ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై యువతకు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు హక్కు వినియోగం అవగాహనపై నోడల్ అధికారి పీ.సమ్మయ్య సహాయక నోడల్ అధికారి సీ.హెచ్.వీరాజు విద్యా ర్థిని, విద్యార్థులతో మాట్లాడుతూ .. ఓటు హక్కు ఉన్న యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు సద్విని యోగంపై అవగాహన కలిగి ఉండాలని వారికి వివరించారు. దేశ భవిష్యత్తును పరిరక్షించేంద ుకు ఓటు ఎంతో అమూల్యమైందని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు వై.మల్లి కార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# 15 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం



చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో నివసించే నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లోని ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. మెరుగుదలలు తీసుకురావడానికి నిరంతరం ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రద్యుమన్‌కుమార్‌సింగ్, ద్వితీయ కమాండ్ అధికారి అయోధ్యసింగ్, ఇతర అధికారులు, మెడికల్ ఆఫీసర్ డా.నీరజ్‌పాండే, డా.కింతలి సౌమ్య-151 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ డా.తరుణ్‌మాలిక్‌లు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నిపుణులైన వైద్యులు, ఫీల్డ్ హస్పిటల్ మామేడు, ఇతర వైద్య సిబ్బందితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సత్యనారాయణపురం, ఇతర సివిల్ ఆర్థోపెడిక్స్, గైనకాలజీ సమక్షంలో శుక్రవారం అత్యంత నక్సల్ ప్రభావిత ప్రాంతమైన పామేడులో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. వయస్సు, లింగ తారతమ్యం లేకుండా ఉచిత వైద్యసంప్రదింపులు, పరీక్షలు, వివిధ రకాల వ్యాధులకు అనుగుణంగా మందులు, పరికరాలు అందించబడ్డాయి. మహిళల కోసం ప్రత్యేక వైద్యం ఏర్పాట్లు చేసి వారికి శానిటరీ న్యాప్‌కిన్ ప్యాడ్‌లు, న్యాప్‌కిన్‌లను పంపిణీ చేశారు. ధర్మవరం పామేడు టేక్లేర్ జరపల్లి, లక్ష్మీనగరం తదితర గ్రామాలకు చెందిన వందలాది మంది ఉచిత ఆరోగ్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# తొర్రూరు వార్త

## రూ.1లక్ష 37వేల నగదు స్వాధీనం


నెల్లికుదురు, నవంబర్ 17, ప్రభాతవార్త



ఎన్నిలక కోడ్ నిబంధనల పరిమితి మించి ఉన్న డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు నోడల్‌కోడ్ ఆఫ్ కండక్టు ఎస్ఎస్‌టి టీం ఇంచార్జీ డోర్నకల్ ఎంపిఓ మీర్జామున్వర్‌బేగ్ తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని రామకృష్ణపాఠశాల పరిసరాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టువద్ద బైక్‌పై వస్తున్న మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన బి శ్రీనివాస్‌రెడ్డి వద్ద రూ.52వేలు,మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కుమార్‌రెడ్డి వద్ద రూ.85వేలు స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు అందచేసినట్లు తెలిపారు.అదే విదంగా బిఅర్ఎస్ పార్టీ అభ్యర్ది శంకర్‌నాయక్‌కు చెందిన 50 టిషర్టులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు,పోలీసులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు సౌకర్యాలు

నెల్లికుదురు, నవంబర్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాల్లో ప్రభుత్వం విద్యార్థులకు అందచేస్తున ఉచితమైన సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంఈఓ గుగులోతు రాము అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎచ్ఎంలకు రాగి జావ ప్యాకేట్లను అందచేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్దుల సంపూర్ణ అరోగ్యానికై ప్రభుత్వం విద్యార్థులకు ప్రతినెల రాగి జావ,బెల్లం ప్యాకెట్లను పంపిణీ చేస్తుందన్నారు.అంతేకాకుండా ప్రభుత్వం విద్యార్థుకోసం నాణ్యమైన విద్య,ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు,మధ్యాహ్నా భోజనం వంటి పథధకాలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రంజాన్,సంజీవరావు, ఎంఐఎస్ కోఆర్డీనేటర్ మస్కపురి సుధాకర్,సిఅర్‌పి రవి తదితరులు పాల్గొన్నారు.


## ఓటుహక్కు వినియోగంపై ర్యాలీ

ఇనుగుర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో తహశీల్దార్ తోట సూర్యనారాయణ,ఎంపిడిఓ రవీందర్‌రావు, ప్రన్సిపాల్ బాగ్యం చేతుల మీదుగా ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బృందం,పంచాయతీ కార్యదర్శులు ,బిఎల్‌ఓలు, ఉపాద్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : డాక్టర్ మురళీనాయక్




**గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్‌పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని గుండెంగ, మదనాపురం, గాజులగట్టు, అయోధ్యాపురం, రాజనపల్లి, తీగలవేణి, తాళ్లపాటి తండా, నాయకపల్లి, బొల్లెపెల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. గుండెంగ శివారులో తండాతండాకు వెళ్లి తండా వాసులను కలిసి మురళీనాయక్ మాట్లాడారు. పంటచేలల్లో ఉన్న వారిని కూడా కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. స్థానికుడినైన తనకు ఈ సారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్‌పార్టీని అత్యధిక మెజారిటీతో గెలుపించుకోవాలన్నారు. పలు గ్రామాల్లో మురళీనాయక్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గూడూరులో డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరగా మురళీనాయక్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన గ్రామాల్లో పర్యటన సందర్భంగా ఇంటింటికి వెళ్లి కలిసి ప్రచారరథం మీది నుండి మాట్లాడారు. మహిళలు పూలతో, మంగళహారతులతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కొమ్మాలు, చిట్టె వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధు, బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, వేం వాసుదేవరెడ్డి, శంకర్, ముక్తేశ్వర్, సిపిఐ మండల కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

# శివాలయంలో ఘనంగా నాగులచవితి



**గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**

నాగులచవితి పర్వదినం సందర్భంగా గూడూరులోని సనాతన శివాలయం శుక్రవారం ఉదయం భక్తుల రద్దీతో నిండిపోయింది. ఆరోజు తెల్లవారుజాము నుండే కార్తికమాసోత్సవ ప్రత్యేక పూజలు ఆలయంలో ప్రారంభం కాగా నాగులచవితి సందర్భంగా పెద్దెత్తున తరలివచ్చిన మహిళా భక్తులు శివపార్వతులను దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగదేవతల విగ్రహాలకు పూజలు చేసారు. ఆలయానికి అనుకొని ఎన్నోయేళ్లుగా ఉంటున్న పెద్ద పుట్టలో భక్తులు పాలు పోసి నాగదేవతను ప్రార్థించారు. ఆరోజు సాయంత్రం కూడా యదావిధిగా పూజలు నిర్వహించి ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణిని పరిశీలించిన తహసిల్దార్




**గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో చేపట్టిన ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ అశోకకుమార్ పరిశీలించారు. ఆ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ చేపట్టగా గ్రామాన్ని సందర్శించిన తహసిల్దార్ స్లిప్పుల పంపిణీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసారు. స్లిప్పులు పంపిణీ చేసిన తర్వాత ప్రతి ఓటరు సంతకం ఓటర్ల జాబితా మీద తీసుకోవాలని, ఒకవేళ పంపిణీ జరగనట్లయితే అందుకు గల కారణాలను మార్క్ చేయాలని సూచించారు. ఏ ఓటరుకు చెందిన స్లిప్పు ఆ ఓటర్‌కే ఇవ్వాలని, ఏక మొత్తంగా ఎవరి చేతికి ఇవ్వవద్దని అలాంటి చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి 250 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

**- కండువాలు కప్పి ఆహ్వానించిన వనమా, ఎడవల్లి**

**కొత్తగూడెం, నవంబర్ 17 - ప్రభాతవార్త:**

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మౌలా సాహెబ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంగు వేదాద్రి ఆధ్వర్యంలో 250 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణల ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చప్పిడి చిట్టిబాబు, గోరింట్ల అనీల్, 250 కుటుంబాలు వారు కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి వనమా వెంకటేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం వనమా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, రెడ్డెం తులసీరెడ్డి, సుజాతనగర్ మండల రైతు సమన్వయ మండల అధ్యక్షుడు పెద్దమళ్ల నరేంద్రకుమార్, లావుడ్యా సత్యనారాయణ నాయక్, లింగం సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మంత్రి సత్యవతిరాథోడ్‌పై కోడ్ ఉల్లంఘన కేసు

**గూడూరు, నవంబర్ 17**

ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించినందుకు రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్‌పై శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీసులు కేసు నమోదు చేసారు. టాస్క్‌ఫోర్స్ బృందం ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. గూడూరు మండలంలోని మట్టెవాడ శివారు కొంగరగిద్ద గ్రామంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు మద్దతుగా ఈనెల 16న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి సత్యవతిరాథోడ్‌కు మంగళహారతి పట్టి గ్రామవాసులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంగళహారతి పట్టిన మహిళలు మంత్రి కారువద్దకు వెళ్లగా వారికి కానుకగా నగదు అందజేసారు. ఈ సంఘటన వివాదాస్పదమైంది. ఆ సమయంలో ఫోటోలు, వీడియోలు తీసిన వ్యక్తులు వాటిని సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. ఈ వ్యవహారంపై స్పందించిన టాస్క్‌ఫోర్స్ బృందం అదే రాత్రి గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసారు. ప్రచారం సందర్భంగా ఓటర్లను మభ్యపెట్టే విధంగా వ్యవహరించి ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించినట్లు టాస్క్‌ఫోర్స్ బృందం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఎన్నికల అధికారులు కూగా విచారణ చేపట్టినట్లు తెలిసింది.

## ఘనంగా నాగులచవితి వేడుకలు



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

భద్రాచలంలో నాగులచవితి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. మహిళలు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఉపవాస దీక్షతో శివాలయాల్లో ఇతర నాగుల పుట్టల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులతో తరలివచ్చి సాంప్రదాయబద్ధంగా పుట్టకు పాలుపోసి కోడిగుడ్లు పూలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్న పిల్లలకు మరియు పెద్దలు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## నేటి నుంచి ధర్మశాస్తా ఆలయంలో ఉచిత భోజన సదుపాయం

**కొత్తగూడెం, నవంబర్ 17 - ప్రభాతవార్త:**

స్థానిక రైటర్‌బస్తీలోని శ్రీధర్మశాస్తా ఆలయంలో శనివారం నుంచి అయ్యప్ప దీక్షాపరులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు ఆలయ ముఖ్య కార్యదర్శి కృష్ణమూర్తి గురుస్వామి తెలిపారు. డాక్టర్ ఏ.నాగరాజు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంబం అవుతుందని, రాత్రి భిక్ష కార్యక్రమాన్ని వీరవర్ధన్ చేతుల మీదుగా ప్రారంభిస్తారని అన్నారు.



# ఓటుహక్కు వినియోగంలో యువత సత్తాచాటాలి

మహబూబాబాద్, నవంబర్17, ప్రభాతవార్త

ఓటుహక్కు వినియోగించుకోవడంలో యువత ప్రతిభ కనబర్చి 100శాతం నమోదు చేసి సత్తా చాటాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమాన్ని పురస్క రించుకొని పలు క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో అంతకంటే ఓటుహక్కు వినియోగించుకోవడం బాధ్యతతో




కూడు కుందన్నారు. సమాజ చైతన్యానికి, నవ సమాజ పునర్నిర్మాణంకు ఓటుహక్కు వినియోగించుకోవడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలియని వారందరికి చెప్పాలని 100శాతం ఓటుహక్కు వినియోగించుకునేలా యువత బాధ్యత తీసుకోవాలన్నారు. యువతతో ప్రజా స్వామ్యం కాపాడుతామని నిస్వార్థంగా ఈ మహా యజ్ఞంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్‌కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దయాకర్‌రావు ఇంటింటి ప్రచారం

పాలకుర్తి, నవంబరు 17 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలోని వావిలాల, మల్లంపల్లి, కొండాపురం గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి, ఎమ్మెల్యే



అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతకార్మికులు తీసుకవచ్చిన కల్లును రుచి చూశారు. అనంతరం దయాకర్‌రావు మాట్లా డుతూ తనకు మంగళ హారతులతో, బతుక మ్మలతో డోలుడప్పు వాయిద్యా లతో ఘనస్వాగతం పలికిన ప్రజలకు ధన్యవాదాలు తెలియచేశారు. గ్రామానికి వచ్చే రహదారులన్నీ, గ్రామంలోని వాడవాడన సీసీరోడ్లు వేయించానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజక వర్గంలో నీటిచుక్క రాకుండా చేయగా ఎస్ఆర్ఎస్పీ కాలువకు నీళ్ల తెప్పించి మన గ్రామాలన్నీ పచ్చని పొలాలతో కళకళలాడు తున్నాయన్నారు. కరెంటు లేక సాగులేక పొలాలు బీడు వాలిపో యాయని, అలాంటిది ఇరవై నాలుగు కరెంటుతో సాగునీరు తెచ్చుకు న్నామన్నారు. రైతుబంధు, దళితబంధు, ఆసరా పెన్షన్లు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నివర్గాలు అభివృద్దినద చెందే పథకాలు చాలా తీసుకొచ్చా మన్నారు. మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించి టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు ఇప్పించి నట్లు తెలిపారు. యువకులకు



డ్రైవింగ్‌లైసెన్సు లుఇప్పించానన్నారు. ప్రతీ గ్రామంలో యువతీ యువకులకు వారి స్కిల్స్ కు తగిన విధంగా హైదరాబాద్‌లో శిక్షణ ఇప్పించి తగిన ఉద్యోగాలు ఇప్పిస్తానన్నారు. అనంతరం ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మన నియోజకవర్గం నాల్గవ స్థానంలో నిలిపారని, పదేళ్లలో ఇంత అభివృద్ధి చేసుకోవడం కేవలం దయన్న ఉండడంతోనేనని తెలిపారు. ఎన్నికలప్పుడు మాత్రమే గుర్తోస్తే ఎలా.. పార్టీ మారే నాయకులను అసలు నమ్మి వారి వెంట వెళ్లవద్దని, కేవలం డబ్బుకోసమే వారు వెళ్లుతారన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొత్తగూడను సస్యశ్యామలం చేస్తా

మొదటి పేజీ తరువాయి :

కొత్తగూడ, నవంబర్ 17, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ఓట్లు అడుగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే గ్యారంటీనే లేదని గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కొత్తగూడ మండలంలోని గుడి తండా, తిమ్మాపురం, గుండంపల్లి గూడెం, మోకాళ్ల పల్లి, ఎంచగూడెం, సాదిరెడ్డి పల్లి, పోగుల పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, ఎన్నికల ఇంచార్జీ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచినా కలిసి ఉంటారనే నమ్మకం గాని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో అనే గ్యారంటీ లేదని, సీతక్క ప్రచార ఆర్భాటం తప్పా ములుగు కు చేసిందేమీ లేదని తెలిపారు. 20 ఏళ్ల రాజకీయంలో కొత్తగూడ మండలంలో తన అత్తగారి ఊరైన మొండ్రాయి గూడెంలో సీతక్క చేసిన అభివృద్ధి ఏంటని మంత్రి



ప్రశ్నించారు. కాంగ్రేస్ పార్టీ గెలిస్తే 3 గంటల కరంటు ఇస్తామని రేవంత్ రెడ్డి అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. 3 గంటల కరంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా ? 24 గంటల కరంటు ఇచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా ? ప్రజలు తేల్చుకోవాలని, తెలంగాణలో కేసీఆర్ సిఎం కావడం ఖాయమని తెలిపారు. బడే నాగజ్యోతి మాట్లాడుతూ తాను గెలిచిన వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలను తెప్పించి గంగారం, కొత్తగూడ మండలాలను సస్యశ్యామలం చేస్తానని అన్నారు. ఈ నెల 30 న జరిగే ఓటింగ్‌లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, అజ్మీర ధరంసింగ్, మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల మాస్టర్ ట్రేనర్స్‌తో సమీక్షా సమావేశం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల మాస్టర్ ట్రేనర్స్‌తో మైక్రో అబ్జర్వర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్‌సెంటర్స్, పోల్ డే రోజు రిస్క్ మేనేజ్మెంట్ సిబ్బందికి ఎలా శిక్షణ ఇవ్వా లని అనే అంశంపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికల సిబ్బందికి కావాల్సిన శిక్షణ తరగతుల నిర్వహణకోసం 33మంది మాస్టర్ ట్రేనర్స్ ను నియమించి ఇప్పటికే పలు దఫాలు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, పీవో, ఏపీవోలకు రెండవదశ ట్రెనింగ్ కోసం సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకోసం ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల నిర్వహణకోసం ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల నోడల్ ఆఫీసర్స్, జడ్పీ సీవో అనిల్‌కుమార్, డీఏఒ వినోద్‌కుమార్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సయ్యద్ ఇస్మాయిల్, డీఈవో రాము, డీపీవో రంగాచారి, మాస్టర్ ట్రేనర్స్ పాల్గొన్నారు.



# హోం ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, నవంబర్17, ప్రభాతవార్త



త్వరలో జరుగనున్న శాసనసభ ఎన్నికలకు హోం ఓటింగ్‌కు ధర ఖాస్తు చేసుకున్న వయో వృద్దులు, దివ్యాంగ ఓటర్లు ఈ అవ కాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని డోర్నకల్ శాసనసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని మరిపెడ మండలంలో 120, చిన్నగూడూరులో 48, నర్సింహులపేట మండలంలో 37, దంతాలపల్లిలో 67ఓటర్లు ఈనెల 23న, డోర్నకల్‌లో 59, కురవిలో 164, సీరోలులో 31ఓటర్లు ఈ నెల 24న తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 15మంది ఓటర్లకు ఒక రూట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల అధికారులు సకాలంలో ఓట్లు వేసి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సైదులు, సిఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి :



జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జనగామ నియోజకవర్గ పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు (ర్యాండమైజేషన్) జనరల్ అబ్జర్వర్లు కె.రాజమణి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థులు 19మంది ఉన్నందున ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం గోడౌన్ నుంచి అదనంగా 347బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఉడుత రవి, రావెలరవి, విజయభాస్కర్, జె.ప్రకాష్, కలెక్టరేట్ ఏవో పి.రవీందర్, ఈడీఎం దుర్గారావు, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాజులగట్టు గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని గాజులగట్టు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని తహసీల్దార్ అశోక్ కుమార్ శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర చెల్లించే కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలించి లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎ రవీందర్, సిబ్బంది, విఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

